TGTEL/2026/A1889

# హైదరాబాద్ మిర్రర్

ప్రతి ఉదయం.. జన హృదయం

ఎడిటర్ & పబ్లిషర్ : మాకం గంగాధర్ సంపుటి : 01 సంచిక :75 సోమవారం 15 జూన్ 2026 వేల : 5/-

Circulation : Hyderabad, Rangareddy, Nalgonda, Yadadri Bhuvanagiri, Suryapet, Mahabubnagar, Khammam, Nizamabad, Sangareddy, Adilabad



హైదరాబాద్ జంట జలాశయాలకు పెరిగిన వరద ప్రవాహం.. అలర్ట్ జారీ 06



చిన్న తప్పులకూ ఉద్యోగ బహిష్కరణ సరికాదు: సుప్రీంకోర్టు 06

- భారతీయ నావికుల మృతి: ఈ బలహీన ప్రధాని దేశాన్ని కాపాడలేరంటూ రాహుల్ గాంధీ ఫైర్
- హర్మూజ్ జలసంధిలో భారత నావికుల మృతిపై మోదీ సర్కార్‌ను నిలదీసిన రాహుల్ గాంధీ
- భారతీయుల మృతి పట్ల అమెరికాలో పశ్చాత్తాపం లేదని ఆవేదన
- ఈ ఘటనపై అమెరికా బేషరతుగా క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ డిమాండ్
- ప్రభుత్వ స్పందన బలహీనంగా ఉందని విపక్షాల ఆరోపణ

2



# అమెరికాకు ప్రభుత్వం దాసోహం అంటోంది

**తెలంగాణ జూన్ 14 హైదరాబాద్ మిర్రర్**

హర్మూజ్ జలసంధిలో అమెరికా సైనిక దాడుల్లో ముగ్గురు భారతీయ నావికులు మరణించిన ఘటనపై లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఈ విషయంలో కేంద్రం అమెరికాకు ఒక నమ్మకమైన సేవకుడిలా వ్యవహరిస్తోందని ఆయన ఆరోపించారు. ఈ ఘటనపై రాహుల్ గాంధీ 'ఎక్స్' వేదికగా స్పందించారు. అమెరికా ఏమాత్రం పశ్చాత్తాపం చూపకపోగా, వారి ఆదేశాలను పాటించని నౌకలను సహించబోమని అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో హెచ్చరించడాన్ని ఆయన తప్పుబట్టారు. "అమెరికా దాడుల్లో మన ముగ్గురు నావికులు చనిపోయి కొద్ది రోజులే అయింది. అయినా ఇంతవరకు వారి నుంచి కనీసం పశ్చాత్తాపం లేదు, క్షమాపణ లేదు. పైగా, మనకు ఆదేశాలు జారీ చేస్తున్నారు. "అమెరికా సైన్యం ఆదేశాలను తక్షణమే పాటించాలి. ఎలాంటి ఉల్లంఘనలైనా సహించేది లేదు" అన్న వారి మాటలు చూడండి. ఒక స్వతంత్ర దేశం ఇలాంటి భాషను ఎప్పటికీ సహించదు. కానీ మన బలహీన ప్రధాని మాత్రం నోరు మెదపడం లేదు. ఒక విధేయుడైన సేవకుడిలా వారి ఆదేశాలను వింటున్నారు, పాటిస్తున్నారు. ఈ బలహీన ప్రధాని దేశ గౌరవాన్ని కాపాడలేరు. ఎందుకంటే, దేశాన్ని అవమానించే వాళ్లే ఆయన నియంత్రణలో ఉన్నారు.



## ఫ్రాన్స్‌లో మోదీ పర్యటన..

- మేక్రాన్‌తో కలిసి చారిత్రక 'విల్లా కెర్లియోస్' సందర్శన
- ఫ్రాన్స్‌లోని నీస్ నగరంలో పర్యటిస్తున్న ప్రధాని మోదీ
- 'భారత్ ఇన్నోవేట్స్' కార్యక్రమాన్ని ప్రారంభించిన మోదీ, మేక్రాన్
- దేశంలో స్టార్టప్ వ్యవస్థ మరింత విస్తరిస్తుందన్న మోదీ
- ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలపై చర్చలు జరపనున్న నేతలు

**తెలంగాణ జూన్ 14 హైదరాబాద్ మిర్రర్**

ప్రధాని నరేంద్ర మోదీ, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్ ఆదివారం ఫ్రాన్స్‌లోని నీస్ నగరంలో ఉన్న చారిత్రక 'విల్లా కెర్లియోస్'ను సందర్శించారు. మిగతా 2 లో

## భారత జెండాతో ఉన్న నౌక ఒమన్ తీరంలో మునక.. సిబ్బంది సురక్షితం..!



**తెలంగాణ జూన్ 14 హైదరాబాద్ మిర్రర్**

ఒమన్ తీరం లో భారత జెండా తో ప్రయాణిస్తున్న ఓ నౌక నీటమునిగింది. యాంత్రిక లోపం కారణంగా ఈ ప్రమాదం చోటుచేసుకోగా.. అందులోని 14 మంది భారతీయ సిబ్బందిని కాపాడినట్లు అధికారులు తెలిపారు.

మిగతా 2 లో




## నౌకల కదలికలపై కఠిన చర్యలు..

- ఇరాన్ నావికాదళం ఆడియో రికార్డింగ్ కలకలం!
- హర్మూజ్ జలసంధిని పూర్తిగా మూసివేసినట్లు ఇరాన్ నావికాదళం రేడియో ప్రకటన
- హెచ్చరికలను ధిక్కరించి నౌకలు ప్రయాణిస్తే కఠిన చర్యలు ఉంటాయని ఐఆర్‌జీసీ హెచ్చరిక
- వాణిజ్య నౌకలపై దాడికి వచ్చిన ఇరాన్ డ్రోన్లను అమెరికా సైన్యం కూల్చివేత

మిగతా 2 లో

**తెలంగాణ జూన్ 14 హైదరాబాద్ మిర్రర్**



## దేశ ఆర్థికవ్యవస్థపట్ల తమ శ్రద్ధను రాహుల్‌గాంధీ గుర్తించలేకపోతున్నారు
### నిర్మలా సీతారామన్

**తెలంగాణ జూన్ 14 హైదరాబాద్ మిర్రర్** మిగతా 2 లో



## అఖిలేష్ కుమార్తెపై అసభ్యకర కామెంట్స్.. యూపీ సీఎం యోగీ సీరియస్

**తెలంగాణ జూన్ 14 హైదరాబాద్ మిర్రర్**


సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు మాజీ సీఎం అఖిలేష్ యాదవ్ కుమార్తెపై సామాజిక మాధ్యమాల్లో జరుగుతున్న ప్రచారాన్ని ఉత్తర్‌ప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్ ఖండించారు. నిందితులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించారు. మిగతా 2 లో

## లెబనాన్‌పై ఇజ్రాయెల్ మళ్లీ దాడులు.. ముగ్గురు మృతి



**తెలంగాణ జూన్ 14 హైదరాబాద్ మిర్రర్**

: ఇజ్రాయెల్–హెజ్బొల్లా మధ్య ఉద్రిక్తతలు మరింత పెరిగాయి. లెబనాన్‌పై మరోసారి ఇజ్రాయెల్ దాడులతో విరుచుకుపడింది. బీరూట్ లోని హెజ్బొల్లా ప్రధాన కార్యాలయంపై ఇజ్రాయెల్ వైమానిక దాడి చేసింది. మిగతా 2 లో



## నాకు బహిరంగ క్షమాపణలు చెప్పండి..

మమతాబెనర్జీకి రెబల్ ఎంపీ కుమారుడి లీగల్ నోటీస్ 2 లో



## మీనాక్షి నటరాజన్‌పై రేవంత్ కుట్ర



మీనాక్షి నటరాజన్‌కు వెన్నుపోటు పొడిచింది రేవంత్ రె

- ఆమెకు రాజ్యసభ సీటు రాకుండా బీజేపీతో రేవంత్ కుమ్మక్కయ్యారని ఆరోపణ
- కాంగ్రెస్ ప్రభుత్వం హామీల అమలులో పూర్తిగా విఫలమైందని విమర్శలు
- ఖైరతాబాద్‌లో ఉపఎన్నిక రావడం ఖాయమని జోస్యం
- ఓటర్ల జాబితాపై అప్రమత్తంగా ఉండాలని పార్టీ శ్రేణులకు పిలుపు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**తెలంగాణ జూన్ 14 హైదరాబాద్ మిర్రర్**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన ఆరోపణలు చేశారు. సొంత పార్టీ నేత, రాహుల్ గాంధీకి సన్నిహితురాలైన మీనాక్షి నటరాజన్‌కు రేవంత్ రెడ్డి వెన్నుపోటు పొడిచారని, ఆమెపై తప్పుడు కేసు బనాయించి వేధించారని విమర్శించారు. ఆమెకు మధ్యప్రదేశ్ నుంచి రాజ్యసభ సీటు రాకుండా అడ్డుకునేందుకు బీజేపీతో కుమ్మక్కయ్యారని ఆరోపించారు.

- మిగతా 2లో...

# రక్తం పంచితే జీవం నిలుస్తుంది..

## రక్తదానమే మానవత్వానికి చిరునామా

### ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా సమాజానికి స్ఫూర్తినిచ్చిన నలుగురు ప్రముఖుల సందేశాలు










**రామకృష్ణాపూర్,జూన్ 14 (హైదరాబాద్ మిర్రర్ )**

ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా రక్తదానం యొక్క ఆవశ్యకత,మానవతా విలువలు, సమాజ బాధ్యతలను చాటిచెబుతూ మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ,రామకృష్ణాపూర్ ఏరియా ఆసుపత్రి డివైసీఎంఓ డాక్టర్ మధుకుమార్,34 సార్లు స్వచ్ఛందంగా రక్తదానం చేసిన సింగరేణి ఉద్యోగి ఆకినపల్లి సురేష్,అనేక రక్తదాన శిబిరాలను నిర్వహిస్తూ రక్తదాతలకు అండగా నిలుస్తున్న డాక్టర్ రాజా రమేష్-- జి ఎస్ ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు ప్రజలకు ప్రత్యేక సందేశాలు అందించారు.

**రక్తదానం మానవత్వానికి ప్రతీక..**

**సేవాభావంతో ముందుకు రావాలి :**

**మందమర్రి జీఎం ఎన్.రాధాకృష్ణ**

మందమరి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ మాట్లాడుతూ,రక్తదానం అనేది కేవలం వైద్య అవసరాన్ని తీర్చే చర్య మాత్రమే కాదని,అది మానవత్వాన్ని ప్రతిబింబించే అత్యున్నత సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు.ప్రమాదాలు,అత్యవసర శస్త్రచికిత్సలు,ప్రసవ సమయంలో అధిక రక్తస్రావానికి గురయ్యే మహిళలు, తలసేమియా,సికిల్ సెల్ అనీమియా వంటి వ్యాధులతో బాధపడుతున్న వారికి రక్తం ప్రాణాధారంగా నిలుస్తుందని తెలిపారు.రక్తానికి ప్రత్యామ్నాయం లేని నేపథ్యంలో స్వచ్ఛంద రక్తదాతల సేవలు అమూల్యమైనవని చెప్పారు.యువతలో సేవాభావాన్ని పెంపొందించి,ప్రత్యేక సందర్భాల్లో రక్తదాన శిబిరాలు నిర్వహించే సంస్కృతి అలవరచుకోవాలని సూచించారు.ప్రతి ఆరోగ్యవంతుడు కనీసం సంవత్సరానికి ఒకసారి అయినా రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు.

**రక్తదానంపై అపోహలు వీడాలి.. ఒక యూనిట్ రక్తం ముగ్గురికి జీవనాధారం**

**డివైసీఎంఓ డాక్టర్ మధుకుమార్**

రామకృష్ణాపూర్ ఏరియా ఆసుపత్రి డివైసీఎంఓ డాక్టర్ మధుకుమార్ మాట్లాడుతూ, రక్తదానంపై ప్రజల్లో నెలకొన్న అపోహలను పూర్తిగా తొలగించాల్సిన అవసరం ఉందన్నారు. వైద్యుల పర్యవేక్షణలో శాస్త్రీయ పద్ధతుల్లో నిర్వహించే రక్తదానం వల్ల దాత ఆరోగ్యానికి ఎలాంటి హాని కలగదని స్పష్టం చేశారు. 18 నుంచి 65 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన ఆరోగ్యవంతులు వైద్యుల సూచనల మేరకు రక్తదానం చేయవచ్చని తెలిపారు.ఒక యూనిట్ రక్తాన్ని విడదీసి ఎర్ర రక్తకణాలు,ప్లాస్మా,ప్లేట్‌లెట్లు వంటి భాగాలుగా వినియోగించడం ద్వారా ముగ్గురు వరకు రోగులకు ప్రాణాధారంగా నిలవవచ్చని చెప్పారు.డెంగ్యూ వంటి వ్యాధుల సమయంలో రక్త నిల్వల ప్రాధాన్యత మరింత పెరుగుతుందని వివరించారు.

**34 సార్లు రక్తదానం చేశాను..**

**రక్తదానం చేసిన ప్రతిసారీజీవితాన్ని గెలిచిన ఆనందమే:**

**స్వచ్ఛంద రక్తదాత ఆకినపల్లి సురేష్**

వృత్తిరీత్యా సింగరేణి ఉద్యోగి అయిన ఆకినపల్లి సురేష్ ఇప్పటివరకు 34 సార్లు స్వచ్ఛందంగా రక్తదానం చేసి ఎంతో మందికి ప్రాణదాతగా నిలిచారు.అనేక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ సమాజానికి స్ఫూర్తిదాయక వ్యక్తిగా గుర్తింపు పొందారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,రక్తదానం చేసిన ప్రతిసారీ తన వల్ల ఎవరికో ఒకరికి జీవం లభిస్తుందనే సంతృప్తి కలిగిందన్నారు. రక్తదానం వల్ల బలహీనత వస్తుందనేది కేవలం అపోహ మాత్రమేనని,తాను 34 సార్లు రక్తదానం చేసినప్పటికీ ఎలాంటి ఆరోగ్య సమస్యలు ఎదురుకాలేదని తెలిపారు.అత్యవసర పరిస్థితుల్లో రక్తం కోసం కుటుంబాలు పడే ఆవేదనను ప్రత్యక్షంగా చూసిన తర్వాత మరింత బాధ్యతతో రక్తదానం కొనసాగిస్తున్నానని చెప్పారు.యువత పెద్ద సంఖ్యలో ముందుకు వచ్చి స్వచ్ఛంద రక్తదాతలుగా నమోదు చేసుకోవాలని కోరారు.

**రక్తదాతలకు అండగా.. సేవే పరమావధిగా**

**రక్తదాన ఉద్యమం :**

**డాక్టర్ రాజా రమేష్ - జి ఎస్ ఆర్ ఫౌండేషన్**

సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుండే డాక్టర్ రాజా రమేష్ ఆధ్వర్యంలో జి ఎస్ ఆర్ ఫౌండేషన్ అనేక రక్తదాన శిబిరాలను నిర్వహిస్తూ రక్తదాతలు,రోగుల మధ్య వారధిగా నిలుస్తోంది.అత్యవసర సమయాల్లో రక్తం అవసరమైన వారికి దాతలను సమకూర్చడం, యువతలో అవగాహన కల్పించడం, స్వచ్ఛంద రక్తదాన శిబిరాల నిర్వహణ ద్వారా ఫౌండేషన్ విశేష సేవలు అందిస్తోందని తెలిపారు.సమాజంలో మానవత్వం నిలవాలంటే రక్తదానం వంటి సేవా కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.రక్తదానం చేయడం అనేది ఒక వ్యక్తికి మాత్రమే కాదు.. ఒక కుటుంబానికి కొత్త జీవితాన్ని అందించినట్లేనని పేర్కొన్నారు. సేవ చేయాలనే సంకల్పం ఉంటే ప్రతి ఒక్కరూ సమాజానికి ఉపయోగపడగలరని అన్నారు.“రక్తదానం చేయండి... ప్రాణాలను కాపాడండి.మనం ఇచ్చే ఒక యూనిట్ రక్తం మరొకరి జీవితంలో కొత్త వెలుగులు నింపగలదు.రక్తం పంచితే జీవం నిలుస్తుంది.. మానవత్వం చిరస్థాయిగా నిలుస్తుంది” అని నలుగురు ప్రముఖులు ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా ప్రజలకు సంయుక్తంగా పిలుపునిచ్చారు.

# తెలంగాణలో మంచిర్యాల రెడ్‌క్రాస్‌కు మరో గౌరవం

**రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా మూడు విభాగాల్లో ప్రతిష్ఠాత్మక అవార్డులు అందుకున్న జిల్లా శాఖ**

**స్వచ్ఛంద రక్తదాతలు,సేవా సంస్థల కృషికే ఈ గుర్తింపు**

**జిల్లా ఛైర్మన్ కంకణాల భాస్కర్ రెడ్డి**

**మంచిర్యాల జూన్ 14 హైదరాబాద్ మిర్రర్**

ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర రెడ్‌క్రాస్ సంఘం ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని లోక్ భవన్ సంస్కృతి కమ్యూనిటీ హాల్‌లో ఆదివారం ఘనంగా నిర్వహించిన రాష్ట్ర స్థాయి కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా రెడ్‌క్రాస్ శాఖ విశిష్ట గుర్తింపు పొందింది. తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లా చేతుల మీదుగా వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచిన జిల్లా శాఖలకు, స్వచ్ఛంద సేవా సంస్థలకు, రక్తదాతలకు అవార్డులు ప్రదానం చేశారు.వ్యక్తిగత విభాగంలో అత్యధికంగా 1,101 మంది రక్తదాతలను సమకూర్చిన కీ.శే. కొక్కిరాల రఘుపతిరావు సేవా ట్రస్టు,మంచిర్యాలకు అవార్డు లభించింది.ఈ పురస్కారాన్ని సంస్థ ప్రతినిధి కొక్కిరాల చరణ్‌రావు రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా అందుకున్నారు. సంస్థాగత విభాగంలో అత్యధికంగా 246 మంది రక్తదాతలను సమీకరించిన సింగరేణి విద్యుత్ ఉత్పత్తి కేంద్రం,జైపూర్‌కు అవార్డు లభించగా,ఆ సంస్థ తరఫున డి. పంతులు అవార్డును స్వీకరించారు.అదేవిధంగా,స్వచ్ఛంద రక్తదాతలు మరియు సేవా సంస్థల సహకారంతో నిర్వహించిన 91 రక్తదాన శిబిరాల ద్వారా 6,016 యూనిట్ల రక్తాన్ని సేకరించి రాష్ట్రంలోనే రెండో అత్యధిక రక్త నిల్వలను సమకూర్చినందుకు ఇండియన్ రెడ్‌క్రాస్ సంఘం మంచిర్యాల రక్తనిధి కేంద్రంకు రాష్ట్ర స్థాయి ద్వితీయ పురస్కారం లభించింది.ఈ అవార్డును జిల్లా శాఖ తరఫున జిల్లా ఛైర్మన్ కంకణాల భాస్కర్ రెడ్డి,రాష్ట్ర నిర్వహణ మండలి సభ్యుడు వి. మధుసూదన్ రెడ్డి,జిల్లా కార్యదర్శి చందూరి మహేందర్, ఎడ్ల కిషన్,కాసర్ల శ్రీనివాస్, సురభి శరత్‌రావు, చుంచు శంకర్ వర్మ,తలసేమియా సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి కాసర్ల రంజిత్



కుమార్ రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా అందుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా ఛైర్మన్ కంకణాల భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ,రక్త నిల్వల సమీకరణలో విశేష కృషి చేసిన స్వచ్ఛంద రక్తదాతలు,సేవా సంస్థలు,రక్తదాన శిబిరాల నిర్వాహకులు,సేవాభావంతో ముందు కొచ్చిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ అవార్డులు తమ వ్యక్తిగత విజయాలు కాదని, మానవతా దృక్పథంతో సమాజ సేవలో భాగస్వాములైన ప్రతి రక్తదాతకు, ప్రతి సేవా సంస్థకు చెందుతాయని పేర్కొన్నారు. రక్తహీనతతో బాధపడుతున్నవారికి, అత్యవసర చికిత్స అవసరమైన రోగులకు సకాలంలో రక్తాన్ని అందించి అనేక ప్రాణాలను కాపాడటంలో మంచిర్యాల జిల్లా ప్రజలు చూపుతున్న సహకారం అభినందనీయమని అన్నారు. ఇదే సేవాస్ఫూర్తితో భవిష్యత్తులో మరింత విస్తృత స్థాయిలో రక్తదాన ఉద్యమాన్ని కొనసాగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెడ్‌క్రాస్ నాయకులు,స్వచ్ఛంద సేవకులు, తలసేమియా సంక్షేమ సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# సిపిఐ ఎర్రబోడ శాఖ సమావేశం

**గండిపేట : హైదరాబాద్ మిర్రర్**

హైదరాబాద్ మిర్రర్ రాజేంద్రనగర్ మండల భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఎర్రబోడ శాఖ సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషనర్ సభ్యులు పుస్తకాల నర్సింగ్‌రావు, సిపిఐ మండల కార్యదర్శి కన్యగారి నర్సింహ్మారెడ్డి, ఎర్రబోడ శాఖ కార్యదర్శి , సహాయ కార్యదర్శిలు , శాఖ నాయకులు, కార్యాలయం కార్యదర్శి జి.సత్యం తదితరులు పాల్గొన్నారు.

# చేగువేరా జయంతి వేడుకలు నిర్వహించిన జనసేన నాయకులు

**చౌటుప్పల్,జూన్ 14, క్రైమ్ మిర్రర్:**

ప్రపంచ విప్లవయోధుడు ఎర్నెస్టో చేగువేరా జయంతి సందర్భంగా ఆదివారం జనసేన పార్టీ నాయకులు ఆముదాల పరమేశ్ ఆధ్వర్యంలో చౌటుప్పల్ పట్టణంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా చేగువేరా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.?”ప్రతి అడుగు స్వచ్ఛత వైపు.. ప్రతి గడప పరిశుభ్రత వైపు.. నవ నిర్మాణమే జనసేన లక్ష్యం – చౌటుప్పల్‌ను స్వచ్ఛంగా మారుద్దాం!” అని పిలుపునిస్తూ పట్టణ కేంద్రంలోని పైలాన్ పార్క్, తంగేడు వనంలో చెత్తబుట్టలను ప్రజలకు పంపిణీ చేశారు. అలాగే చేగువేరా జీవితం, ఆయన విప్లవ భావజాలం, సామాజిక సేవా స్ఫూర్తిని తెలియజేసే పుస్తకాలను యువతకు, ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు ఆముదాల పరమేశ్ మాట్లాడుతూ.. “దేశం, జాతి, మతం అనే సరిహద్దులను దాటి మానవత్వం కోసం పోరాడిన మహనీయుడు చేగువేర అని తెలిపారు ప్రపంచ యువతలో సామాజిక చైతన్యం, పోరాట స్ఫూర్తి, సేవాభావాన్ని నింపిన గొప్ప విప్లవ యోధుడు. ‘ప్రజల కోసం జీవించడం, అవసరమైతే ప్రజల కోసమే ప్రాణత్యాగం చేయడం’ అనే సందేశాన్ని తన జీవితంతో చూపించిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు.సమాజం కోసం, దేశం కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడే ప్రతి జనసైనికుడు చేగువేరాను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. చెత్తబుట్టల పంపిణీ కార్యక్రమం ద్వారా స్వచ్ఛతపై ప్రజల్లో అవగాహన పెంపొందించడమే లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆముదాల పరమేశ్,బొల్లం మల్లేశ్, చిన్నం ప్రశాంత్,బద్రి రాజు, చిన్నం రాజీవ్ , పెద్దగొని లింగస్వామి,సరికొండ సంజయ్,పాశం శ్రీనాథ్,శ్రీకాంత్, ముద్ధం రాజు,గణేష్, దొడ్డి వంశీ, బాలగోని శివ జన సైనికులు పాల్గొన్నారు.



# ఆకలిని తీర్చే అన్నదానమే నిజమైన మానవ సేవ

**నిరుపేదలకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేసిన సోను భాయ్ దంపతులు**

**జంతు ప్రేమికుల సంఘం ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం**

**రామకృష్ణాపూర్, జూన్ 14 (హైదరాబాద్ మిర్రర్ )**

ప్రార్థించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులే గొప్పవి అనే సందేశాన్ని ఆచరణలో చూపిస్తూ గోదావరిఖనికి చెందిన సోను భాయ్ దంపతులు నిరుపేదలకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేసి తమ సేవాభావాన్ని చాటుకున్నారు.మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ సూపర్ బజార్ సెంటర్‌లో జంతు ప్రేమికుల సంఘం అధ్యక్షులు గంధం బాబురావు,కోల శ్రీనివాసుల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఐదుగురు నిరుపేద కుటుంబాలకు బియ్యం, కిరాణా సామగ్రి తదితర నిత్యావసర వస్తువులను అందజేశారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ,సమాజంలో ఆర్థిక ఇబ్బందులతో జీవనం సాగిస్తున్న నిరుపేదలను ఆదుకోవాలనే సంకల్పంతో సోను భాయ్ దంపతులు ప్రతి నెలా తమ సోదరులు,మిత్రుల సహకారంతో ఇటువంటి సేవా కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తున్నారని తెలిపారు.అవసరంలో ఉన్నవారిని గుర్తించి వారికి చేయూతనందించడం గొప్ప మానవతా లక్షణమని కొనియాడారు.ఈ సేవా కార్యక్రమానికి అమెరికాలో నివసిస్తున్న వారి మిత్రులు కేశవరపు సత్య వెంకట్,నిమ్మల సంతోష్ రెడ్డి, మేడిపల్లి రోహిత్ రెడ్డి,హర్ష రెడ్డి, యాలంగిరి మీసాల కళ్యాణ్ కుమార్ అందిస్తున్న సహకారం అభినందనీయమని పేర్కొన్నారు.వారి సహకారంతో ప్రతి నెలా నిరుపేదలకు నిత్యావసర వస్తువులు అందిస్తున్న సోను భాయ్ దంపతులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.సేవ చేయాలనే సంకల్పం ఉంటే సమాజంలో ఎన్నో కుటుంబాలకు అండగా నిలవవచ్చని,ప్రతి ఒక్కరూ తమకు చేతనైన స్థాయిలో అవసరమైన వారికి సహాయం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రామిడి కుమార్,సత్యపాల్,తోకల రాజయ్య,రాజేందర్,గ్యాస్ శ్రీనివాస్,సత్యనారాయణ, స్వామి,రాజయ్య తదితరులు పాల్గొన్నారు..



# సర్పంచ్ శ్రీహరి చొరవతో రోడ్డు మరమ్మత్తులు చేసిన అధికారులు

**అధికారులకు కృతజ్ఞతలు తెలిపిన సర్పంచ్ శ్రీహరి**

**హత్నూర, హైదరాబాద్ మిర్రర్ ప్రతినిధి జూన్ 14:**

నర్సాపూర్--సంగారెడ్డి ప్రధాన రహదారిపై గుండ్ల మాచునూర్ గ్రామ శివారులోని ఆర్స్ ఫార్మా పరిశ్రమ సమీపంలో ప్రమాదకరంగా మారిన రహదారి సమస్యను గ్రామ సర్పంచ్ శ్రీహరి నేషనల్ హైవే అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. రహదారిపై ఏర్పడిన ఎత్తుపల్లాలు, గుంతల కారణంగా తరచూ ప్రమాదాలు జరుగుతూ వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన అధికారులకు వివరించారు. సర్పంచ్ విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన నేషనల్ హైవే అధికారులు ఆదివారం రాత్రి రోడ్డు మరమ్మత్తు పనులను చేపట్టారు. సమస్య పరిష్కారానికి వెంటనే స్పందించి పనులు ప్రారంభించిన అధికారులకు సర్పంచ్ శ్రీహరి కృతజ్ఞతలు తెలిపారు. రహదారి పూర్తిస్థాయిలో మరమ్మత్తులు చేసి ప్రయాణికులకు సురక్షిత ప్రయాణం కల్పించాలని ఆయన కోరారు.



# హర్షగూడలో కాంగ్రెస్కు భారీ షాక్

## సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ లొ భారీ చేరికలు

**బాలాపూర్ జూన్ 14(హైదరాబాద్ మిర్రర్): -**

మహేశ్వరం నియోజకవర్గం జీహెచ్ఎంసీ 67వ మంకల్ డివిజన్ పరిధిలోని హర్షగూడ గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి ఎదురుదెబ్బ తగిలింది. మాజీ ఉపసర్పంచ్ రవి నాయక్ ఆధ్వర్యంలో సుమారు 50 మంది నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గులాబి కండువాలు కప్పి వారిని పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా రవి నాయక్ మాట్లాడుతూ, మహేశ్వరం అభివృద్ధి సబితా ఇంద్రారెడ్డి నాయకత్వంలోనే సాధ్యమైందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో విఫలమైందని విమర్శిస్తూ, రాబోయేది మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమేనని విశ్వాసం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ, పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తకు సముచిత గుర్తింపు, స్థానం కల్పిస్తామని తెలిపారు.. అభవృద్ధే లక్ష్యంగా బీఆర్ఎస్ తోనే మహేశ్వరం భవిష్యత్ ప్రజల ఆశీస్సులతో మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు లక్ష్మయ్య, వెంకట్ రాజిరెడ్డి, సామ్యూల్ రాజు, మరియు పార్టీలో జాయిన్ అయిన వారు మాజీ సర్పంచ్ లక్ష్మణ్, అజయ్, శ్రీనివాస్, జె రాజు , రవి, నరేందర్, జగన్, రమేష్, సురేష్, ఉమ్లా, సాయి గౌడ్, యాదయ్య గౌడ్, సతీష్, విజయ్ కుమార్, శ్రీను, గోవింద్, మరియు ఎస్టీ సెల్ అధ్యక్షులు లక్షనాయక్ మరియు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యల పరిష్కారానికి కృతజ్ఞతగా సబితా ఇంద్రారెడ్డికి ఘన సత్కారం

**బాలాపూర్ జూన్ 14(హైదరాబాద్ మిర్రర్): -**

జీహెచ్ఎంసీ 60వ మీర్‌పేట్ డివిజన్ పరిధిలోని శ్రీరస్తు కన్వెన్షన్ హాల్‌లో సాయి సామ్రాట్ నగర్ కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ అభినందన సభలో మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాయి సామ్రాట్ నగర్ కాలనీవాసులు, స్థానిక మాజీ కార్పొరేటర్ ఎనుగుల అనిల్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ని ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. అనంతరం మాజీ కార్పొరేటర్ ఎనుగుల అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ, సాయి సామ్రాట్ నగర్ కాలనీలో ఎన్నో సంవత్సరాలుగా కొనసాగుతున్న భూగర్భ డ్రైనేజీ ఔట్లెట్ సమస్యను రూ. 25 లక్షల నిధులతో శాశ్వతంగా పరిష్కరించినందుకు కాలనీవాసుల తరఫున ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో సబితమ్మ ఎల్లప్పుడూ ముందుంటారని కొనియాడారు. ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ, ప్రజాప్రతినిధిగా తన బాధ్యతలో భాగంగా చేసిన అభివృద్ధి పనులకు ఇంత పెద్ద ఎత్తున సన్మానం చేయడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన కాలనీవాసులకు, మాజీ కార్పొరేటర్ ఎనుగుల అనిల్ కుమార్ యాదవ్ కి, మాజీ ఎంపీటీసీ ఎనుగుల అనిత యాదవ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో. అర్కల భూపాల్ రెడ్డి, దీప్లాల్ చౌహాన్, మాజీ కార్పొరేటర్ సిద్ధాల లావణ్య బీరప్ప, ధనలక్ష్మి రాజ్ కుమార్, సిద్ధల లార్డ్స్ బీరప్ప, మాదరి రమేశ్, లక్ష్మణ్ ముదిరాజ్, మాజీ అధ్యక్షులు కామేష్ రెడ్డి, మాజీ మహిళా అధ్యక్షురాలు సునీత బాలరాజ్, మాజీ కోఆప్షన్ సభ్యులు రజాక్, మేకల యాదగిరి, సుర్వీలత శేఖర్ గౌడ్, జ్ఞానేశ్వర్ చారి, పంతంగి మాధవి, లలిత జగన్, అబ్బనమోని గోపి యాదవ్, పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, సిరూర్ బాలరాజ్, శ్రీనివాస్ గుప్తా, రవిందర్ రెడ్డి, నాయకులు సిద్ధాల భరత్, బొమ్మని సుదర్శన్, అవినాష్ కర్రే వెంకటేష్, పుప్పాల రామకృష్ణ,రామన్ యాదవ్, పుప్పాల చరణ్ ఉద్యమకారులు హనుమంతరావు మహిళా నాయకురాళ్ళు బిందు, నిర్మల, గీత, సరిత రెడ్డి, నూర్జహాన్, పద్మ, సాయి సామ్రాట్ నగర్ కాలనీ అధ్యక్షులు దారాల మధు మరియు కాలనీ వాసులు వివిధ కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



## 27వ తేదీన కృష్ణంశెట్టి పల్లె గ్రామంలో జరగనున్న ముఖ్యమంత్రి గారి సభకు స్థల పరిశీలన చేసిన కలెక్టర్ మరియు జిల్లా యంత్రాంగం

**తెలంగాణ జూన్ 14 హైదరాబాద్ మిర్రర్**

మార్కాపురం జిల్లా పరిధిలోని కృష్ణంశెట్టి పల్లె గ్రామంలో ఈ నెల 27వ తేదీన జరగనున్న ముఖ్యమంత్రి గారి బహిరంగ సభ ఏర్పాట్లలో భాగంగా జిల్లా కలెక్టర్ మరియు జిల్లా యంత్రాంగం సభా స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా సభా వేదిక ఏర్పాటు, ప్రజల కోసం కల్పించాల్సిన సౌకర్యాలు, వాహనాల పార్కింగ్, తాగునీరు, విద్యుత్, పారిశుధ్యం, భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ తదితర అంశాలను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు. సభకు అధిక సంఖ్యలో ప్రజలు హాజరయ్యే అవకాశం ఉన్నందున అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని, భద్రతా ప్రమాణాలను కట్టుదిట్టంగా అమలు చేయాలని సూచించారు. ముఖ్యమంత్రి గారి సభను విజయవంతం చేసేందుకు జిల్లా యంత్రాంగం అన్ని విధాలుగా చర్యలు చేపడుతోందని అధికారులు తెలిపారు. ఈ స్థల పరిశీలన కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, పోలీసు శాఖ ప్రతినిధులు, రెవెన్యూ అధికారులు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలే ఉత్తమ ఎంపిక..

## నాణ్యమైన విద్యకు జడ్పీహెచ్ఎస్ చిరునామా

**బాలురు,బాలికలకు ప్రవేశాలు ప్రారంభం..తల్లిదండ్రులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి : ప్రధానోపాధ్యాయులు ఎస్. శ్రీనివాస్**



**రామకృష్ణాపూర్,జూన్ 14 (హైదరాబాద్ మిర్రర్ )**

నూతన విద్యా సంవత్సరం ప్రారంభం కానున్న నేపథ్యంలో రామకృష్ణాపూర్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఆరో తరగతి నుంచి పదో తరగతి వరకు విద్యార్థుల ప్రవేశాలు ప్రారంభమైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్. శ్రీనివాస్ తెలిపారు. ఇప్పటి వరకు బాలురకు మాత్రమే పరిమితమైన ఈ పాఠశాలలో, ఈ విద్యా సంవత్సరం నుంచి బాలికలకు కూడా ప్రవేశాలు కల్పిస్తూ సహ విద్యా విధానాన్ని అమలు చేస్తున్నామని ఆయన వెల్లడించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రైవేటు విద్యాసంస్థలకు ఏమాత్రం తీసిపోని విధంగా విద్యార్థుల సమగ్రాభివృద్ధికి అవసరమైన అన్ని సౌకర్యాలు ప్రభుత్వ పాఠశాలలో అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. ఆరో తరగతి నుంచి పదో తరగతి వరకు ఆంగ్ల మాధ్యమంలో బోధన అందిస్తున్నామని, ఆరోగ్యవంతమైన విద్యా వాతావరణంలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే నాణ్యమైన విద్యను అందిస్తున్నామని తెలిపారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పెంపొంది ంచేందుకు ప్రత్యేక బోధన, వెనుకబడిన విద్యార్థులకు ప్రాథమిక నైపుణ్యాల అభివృద్ధి కార్యక్రమాలు, పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నట్లు వివరించారు. గత విద్యా సంవత్సరంలో పదో తరగతి ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించడం పాఠశాల విద్యా ప్రమాణాలకు నిదర్శనమని పేర్కొన్నారు. ప్రతినెల తల్లిదండ్రుల సమావేశాలు నిర్వహిస్తూ విద్యార్థుల విద్యా ప్రగతిపై సమీక్ష చేపడుతున్నామని తెలిపారు. పాఠశాలలో డిజిటల్ తరగతులు, శాస్త్ర ప్రయోగశాల, గ్రంథాలయం, విశాలమైన ఆటస్థలం, క్రీడా సదుపాయాలు, తాగునీటి వసతి, ప్రత్యేక మరుగుదొడ్లు, భోజనశాల, ఆరోగ్య పరీక్షలు, స్కాలర్‌షిప్‌లు వంటి యాభైకి పైగా ప్రత్యేక సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని వెల్లడించారు. ప్రభుత్వం అందించే పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, రెండు జతల యూనిఫారాలు, టై, బెల్ట్, బ్యాడ్జిలు పూర్తిగా ఉచితంగా అందజేస్తున్నట్లు తెలిపారు. మధ్యాహ్న భోజన పథకం కింద ప్రతిరోజు నాణ్యమైన భోజనం, వారంలో మూడు రోజులు కోడిగుడ్లు, మూడు రోజులు రాగిజావ అందిస్తున్నామని పేర్కొన్నారు. ఆరో, ఏడో, ఎనిమిదో తరగతుల్లో ప్రవేశాలకు బదిలీ ధ్రువీకరణ పత్రం అవసరం లేదని, తల్లిదండ్రులు నేరుగా పాఠశాలకు వచ్చి తమ పిల్లలను చేర్పించవచ్చని తెలిపారు. తొమ్మిదో, పదో తరగతుల ప్రవేశాలకు మాత్రం బదిలీ ధ్రువీకరణ పత్రం అవసరమని వివరించారు. "మన పాఠశాల -- మనందరి బాధ్యత" అనే భావనతో తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలపై విశ్వాసం ఉంచి తమ పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు ముందుకు రావాలని ప్రధానోపాధ్యాయులు ఎస్. శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. ప్రవేశాల కోసం ఆసక్తి గల తల్లిదండ్రులు 9848015951, 9866236498, 9441505905, 9989487759 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

# పశుపోషక రైతులకు అండగా డాక్టర్ రమేష్

### డాక్టర్ రమేష్ సార్ మా ప్రాంతానికి రావడం నిజంగా రైతుల అదృష్టం

పశుపోషణే మా కుటుంబ జీవనాధారం. మా వద్ద 18 బర్రెలు, 100 గొర్రెలు ఉన్నాయి. పశువులకు ఏ సమస్య వచ్చినా డాక్టర్ రమేష్ వెంటనే స్పందించి చికిత్స అందిస్తారు. ఇటీవల అనారోగ్యానికి గురైన మా గొర్రెకు సకాలంలో చికిత్స చేసి కాపాడారు. రైతుల సమస్యలను తమ సమస్యలుగా భావించి సేవలందిస్తున్న డాక్టర్ రమేష్ వంటి అధికారులు ఉండటం మా అదృష్టం.



**రైతు తాతయ్య, మర్తాడు గ్రామం**

### సమస్య వచ్చిన వెంటనే రమేష్ సర్ స్పందిస్తున్నాడు

నాకు వద్ద 20 ఆవులు ఉన్నాయి. పశువులకు ఏ ఆరోగ్య సమస్య వచ్చినా డాక్టర్ రమేష్ వెంటనే స్పందించి చికిత్స అందిస్తారు. ఇటీవల ఒక పశువు అనారోగ్యానికి గురికాగా సరైన సూచనలు, వైద్యం అందించి కాపాడారు. రాత్రి, పగలు అనే తేడా లేకుండా రైతులకు అందుబాటులో ఉండటం అభినందనీయం. ఆయన సేవల వల్ల మా పశుసంపద ఆరోగ్యంగా ఉండటంతో పాటు ఆర్థికంగా కూడా మాకు మేలు జరుగుతోంది.

**--- తిరుపాల్, పశుపోషక రైతు, గార్లదిన్నె**



**"మాటలు చెప్పేవారు చాలామంది ఉంటారు... అవసర సమయంలో సేవలు అందించేవారే నిజమైన వైద్యులు. అలాంటి సేవాభావంతో పశుపోషక రైతులకు అండగా నిలుస్తున్న పశువైద్యాధికారి డాక్టర్ రమేష్ సేవలు ఆదర్శంగా నిలుస్తున్నాయి."**

**గార్లదిన్నె, జూన్ 14(హైదరాబాద్ మిర్రర్):**

గార్లదిన్నె మండలంలో పశుపోషక రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, అత్యవసర సమయాల్లో వెంటనే స్పందించి పశువుల ప్రాణాలను కాపాడుతున్నారు డాక్టర్ రమేష్. సేవాభావంతో పశుసంపద అభివృద్ధికి కృషి చేస్తూ రైతుల మన్ననలు పొందుతున్న ఆయన సేవలపై ప్రత్యేక కథనం.

**అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందన**

పశువులకు అనారోగ్యం లేదా ప్రమాదాలు జరిగిన సందర్భాల్లో రాత్రి, పగలు అనే తేడా లేకుండా వెంటనే స్పందించి చికిత్స అందిస్తూ డాక్టర్ రమేష్ రైతుల విశ్వాసాన్ని పొందుతున్నారు. అత్యవసర సమయాల్లో ఆయన అందించే సేవలు అనేక పశువుల ప్రాణాలను కాపాడుతున్నాయని రైతులు చెబుతున్నారు.

**వ్యాధి నివారణకు విస్తృత టీకా కార్యక్రమాలు**

లంపీ స్కిన్, ఎఫ్ఎమ్‌డీ, హెమరేజిక్ సెప్టీసీమియా వంటి వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకుంటూ టీకా కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తున్నారు. వ్యాధులపై రైతులకు అవగాహన కల్పిస్తూ పశుసంపద రక్షణకు కృషి చేస్తున్నారు.

**మారుమూల గ్రామాలకు సైతం వైద్య సేవలు**

మండలంలోని దూర ప్రాంత గ్రామాల్లో కూడా పశువైద్య సేవలు అందుబాటులో ఉండేలా ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. ప్రతి రైతుకు వైద్య సహాయం చేరేలా కృషి చేస్తూ గ్రామీణ ప్రాంతాల్లో నమ్మకమైన వైద్యుడిగా గుర్తింపు పొందుతున్నారు.

**పాడి పశువుల ఉత్పాదకత పెంపునకు మార్గదర్శనం**

సమతుల్య ఆహారం, పశుగ్రాస నిర్వహణ, దూడల సంరక్షణ, మెరుగైన పాల ఉత్పత్తి పద్ధతులపై రైతులకు సూచనలు అందిస్తున్నారు. దీంతో పాడి రైతులు అధిక దిగుబడులు సాధించి ఆర్థికంగా లాభపడుతున్నారు.

**కృత్రిమ గర్భధారణతో మెరుగైన జాతుల అభివృద్ధి**

కృత్రిమ గర్భధారణ సేవలను సమర్థవంతంగా అమలు చేస్తూ మెరుగైన జాతి పశువుల అభివృద్ధికి తోడ్పడుతున్నారు. ఈ సేవల ద్వారా రైతులకు అధిక ఉత్పాదకత కలిగిన పశువులు అందుబాటులోకి వస్తున్నాయి.

### పశుపోషక రైతులకు మెరుగైన సేవలందించడమే నా లక్ష్యం

పశుపోషక రైతులకు నాణ్యమైన, సకాలంలో వైద్య సేవలు అందించడం నా బాధ్యత. వ్యాధుల నివారణ, మెరుగైన చికిత్స, కృత్రిమ గర్భధారణ, టీకా కార్యక్రమాల ద్వారా పశు సంపద అభివృద్ధికి కృషి చేస్తున్నాను. రైతులు తమ పశువుల ఆరోగ్యంపై అవగాహన పెంచుకొని, ఏ సమస్య వచ్చినా వెంటనే పశువైద్యులను సంప్రదిస్తే ఆర్థిక నష్టాలను నివారించవచ్చు. రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందించేందుకు కట్టుబడి ఉన్నాను.



**ప్రభుత్వ పథకాల అమలులో చురుకైన పాత్ర**

పశుసంవర్ధక శాఖ అందించే వివిధ పథకాల ప్రయోజనాలు అర్హులైన రైతులకు చేరేలా కృషి చేస్తున్నారు. ఆరోగ్య శిబిరాలు, ఉచిత మందుల పంపిణీ, టీకా కార్యక్రమాల నిర్వహణలో కీలక పాత్ర పోషిస్తున్నారు.

**ల్యాబ్ పరీక్షలతో మెరుగైన వైద్య సేవలు అందిస్తూ....**

అనారోగ్యానికి గురైన పశువుల నుంచి రక్త నమూనాలు సేకరించి సింగనమల ల్యాబ్‌కు పంపించి పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఆయన ల్యాబ్ నివేదికల ఆధారంగా వ్యాధిని ఖచ్చితంగా గుర్తించి సరైన చికిత్స అందించడంతో పశువులు త్వరగా కోలుకుంటున్నాయి. దీంతో రైతులకు ఆర్థిక నష్టం తగ్గడంతో పాటు పశుసంపద ఆరోగ్యం మెరుగుపడుతోంది.

**సాంకేతిక పరిజ్ఞానంతో రైతులకు చేరువ**

మొబైల్ ఫోన్ ద్వారా సలహాలు అందిస్తూ, పశువుల ఆరోగ్య సమస్యలపై తక్షణ సూచనలు ఇస్తున్నారు. ఆధునిక సాంకేతికతను వినియోగించి రైతులకు డాక్టర్ రమేష్ మరింత చేరువయ్యాతున్నారు.

**రైతుల నమ్మకాన్ని గెలుచుకున్న సేవాభావం**

డాక్టర్ రమేష్ రైతుల సమస్యలను ఓర్పుతో వింటూ తక్షణ పరిష్కారాలు సూచించడం, ప్రతి పశువును తన బాధ్యతగా భావించి సేవలందించడం వల్ల డాక్టర్ రమేష్ రైతుల అభిమానాన్ని సంపాదించారు. పశుపోషక రైతులకు నమ్మకమైన వైద్యుడిగా, పశుసంపదకు రక్షకుడిగా నిలిచారు.



# తక్షణమే దోషులను శిక్షించాలని ప్రజా సంఘాల ఐక్యవేదిక రౌండ్ టేబుల్ సమావేశంలో డిమాండ్

- తలారి హరికృష్ణది ముమ్మాటికీ హత్యే..
- 50 రోజులు గడుస్తున్న నిందితులను అరెస్ట్ చేయని పోలీసులు
- ఈనెల 17న కలెక్టర్ , ఎస్పీ లను కలువనున్న ప్రజాసంఘాల నాయకులు



**తాండూరు, జూన్ 14(హైదరాబాద్ మిర్రర్):**

కూలీ పనికి వెళ్లి అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన తలారి హరికృష్ణది ముమ్మాటికీ హత్యేనని ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో తాండూరు పట్టణంలోని సీతారాంపేట కమ్యూనిటీ హాల్ లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రజా సంఘాల ఐక్యవేదిక తాండూర్ డివిజన్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. కన్వీనర్. కే శ్రీనివాస్, తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక,ఆర్గనైజింగ్ సెక్రటరీ ఉప్పలి మల్లయ్య, కొత్తూరు చంద్రయ్య మాట్లాడుతూ.. బషీరాబాద్ మండలం జీవన్గి గ్రామానికి చెందిన యువకుడు తలారి హరికృష్ణ ఏప్రిల్ 29న పని నిమిత్తం రుద్రారం గ్రామానికి వెళ్లాడు. అదే రోజు మధ్యాహ్నం అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. ఈ విషయమై కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేయగా ఎలాంటి ఆధారాలు సేకరించ లేదని, ఇప్పటి వరకు నిందితులను అరెస్టు చేయలేదన్నారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయడంలో పోలీసులు విఫలమయ్యారన్నారు కేసును నీరుగార్చేందుకు ప్రయత్నిస్తున్నట్లు ఉందన్నారు. ఈనెల 17న కలెక్టర్ ఎస్పీ ని కలిసి రుద్రారం హత్య సంఘటనను వివరించి న్యాయం కోరనున్న ప్రజాసంఘాల ఐక్యవేదిక నాయకులు. రౌండ్ టేబుల్ సమావేశంలో కో కన్వీనర్లు అబ్దుల్ వహాబ్,గుమ్మడి రత్నం,యు బుగ్గప్ప,ఎం బలరాం, జిల్లా అధ్యక్షులు ఎస్ రవీందర్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పెద్దెముల్ కృష్ణ రజక,ఆంజనేయులు, జిల్లా అధ్యక్షురాలు లక్ష్మీ, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు అన్నారం సాయిలు, వెంకటయ్య, డి రాజ్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు మీదిగేరి వెంకటయ్య, నాగేష్, లలిత తదితరులు పాల్గొన్నారు

# స్తంభాల్లేవు.. కనెక్షన్ లేదు

**: మూడు నెలలుగా మూలనపడ్డ ట్రాన్స్‌ఫార్మర్!**

- కిస్మత్‌పూర్ ఓం నగర్ కాలనీలో విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం
- ఏడీ గారికి చెప్పి రెండు వారాలైనా కదలని ఫైల్
- వెంటనే పూర్తి చేయాలంటూ బీఆర్ఎస్ నేత నవీన్ కుమార్ ముదిరాజ్ డిమాండ్

**గండిపేట్ : ( హైదరాబాద్ మిర్రర్ )**





అధికారుల నిర్లక్ష్యం, కాంట్రాక్టర్ల నత్తనడక పనులకు కిస్మత్‌పూర్ గ్రామ పరిధిలోని ఓం నగర్ కాలనీ నిలువెత్తు సాక్ష్యంగా నిలుస్తోంది. 122 డివిజన్ టీఎస్‌పీడీసీఎల్ పరిధిలోకి వచ్చే ఈ కాలనీలో విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం మూడు నెలల క్రితం ఒక ట్రాన్స్‌ఫార్మర్ పిల్లర్ ఏర్పాటు చేసి, దానిపై ట్రాన్స్‌ఫార్మర్‌ను కూడా బిగించారు. తీరా అంతా అయ్యాక, దానికి కనెక్షన్ ఇవ్వడానికి అవసరమైన పోల్స్ (విద్యుత్ స్తంభాలు) వేయకుండా పనులను మధ్యలోనే గాలికొదిలేశారు. మూడు నెలలుగా ఆ ట్రాన్స్‌ఫార్మర్ కేవలం ఒక అలంకార ప్రాయంగానే దర్శనమిస్తోందని స్థానికులు మండిపడుతున్నారు. ఈ అసంపూర్తి పనుల వల్ల కాలనీలో లో-వోల్టేజ్ సమస్యలు తలెత్తుతున్నాయని, దీనిపై స్థానిక విద్యుత్ శాఖ ఏడీ కి స్వయంగా కలిసి ఫిర్యాదు చేసి రెండు వారాలు గడుస్తున్నా అధికారుల్లో కదలిక లేకపోవడం గమనార్హం. కాంట్రాక్టర్‌ను పిలిపించి పనులు పూర్తి చేయించడంలో అధికారులు ఎందుకు వెనకాడుతున్నారని కాలనీవాసులు ప్రశ్నిస్తున్నారు. అధికారులకు సమస్య వివరించినా నిర్లక్ష్యం వహించడం సరికాదు. వెంటనే సంబంధిత కాంట్రాక్టర్‌తో మాట్లాడి, అవసరమైన పోల్స్ వేయించి ఈ ట్రాన్స్‌ఫార్మర్‌ను తక్షణమే ఉపయోగంలోకి తీసుకురావాలి. కాలనీ ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని విద్యుత్ శాఖ అధికారులు స్పందించాలన్ని ఎమ్. నవీన్ కుమార్ ముదిరాజ్ డిమాండ్ చేశారు.

# పార్కుల నిర్వహణను పట్టించుకోని అధికారులు

**-అద్వానంగా మారుతున్న వైనం - మణికొండ, నెక్నాంపూర్ బీఆర్ఎస్ నాయకుల ఆగ్రహం**



**గండిపేట: సూర్య ప్రతినిధి హైదరాబాద్ మిర్రర్**

పార్కుల నిర్వహణను అధికారులు పట్టించుకోకపోవడంతో పూర్తిగా అద్వానంగా మారుతున్నాయని మణికొండ, నెక్నాంపూర్ బీఆర్ఎస్ నాయకులు ఆరోపిస్తున్నారు. ఆదివారం పలు పార్కులను సందర్శించి పర్యవేక్షించారు. నార్సింగి సర్కిల్-45 పరిధిలోని పార్కుల దుస్థితికి ప్రధాన కారణం అధికారుల పర్యవేక్షణ లేకపోవడమే అన్నారు. పార్కుల నిర్వహణను పర్యవేక్షించేందుకు సర్కిల్ కార్యాలయంలో సమర్థవంతమైన వ్యవస్థ కనిపించడం లేదన్నారు. డిప్యూటీ కమిషనర్ హోదా నామ మాత్రంగానే ఉన్నట్లు కనిపిస్తోందన్నారు. క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ, బాధ్యత నిర్ధారణ లేకపోవడంతో పార్కుల నిర్వహణ పూర్తిగా నిర్లక్ష్యానికి గురవుతోందన్నారు. ప్రజా సంక్షేమం, ప్రాథమిక సౌకర్యాల పరిరక్షణలో భాగంగా బీఆర్ఎస్ పార్టీ మణికొండ, నేక్నాంపూర్ డివిజన్ల నాయకులు ఆల్కాపూర్ టౌన్‌షిప్‌లోని పలు పార్కులను సందర్శించి వాటి పరిశుభ్రత నిర్వహణా లోపాలను పరిశీలించారు. ఆల్కాపూర్ టౌన్‌షిప్ రోడ్ నెం.6 లో ఉన్న అబ్దుల్ కలాం పార్క్ పరిస్థితి అత్యంత దయనీయంగా ఉందన్నారు. వాకింగ్ ట్రాక్ వెంట అనేక చోట్ల చెత్త, నిర్మాణ వ్యర్థాలు పేరుకు పోయిన కారణంగా ఒకప్పుడు ఉన్న షటిల్ కోర్టు పూర్తిగా కనుమరుగైందన్నారు. పార్కులో బోర్‌వెల్లు తవ్వినప్పటికీ అవి ప్రస్తుతం పనిచేయకుండా నిరుపయోగంగా ఉన్నాయన్నారు. పరిశుభ్రత, నిర్వహణ చర్యలు ఎక్కడా కనిపించలేదన్నారు. అల్కాపూర్ టౌన్‌షిప్ రోడ్ నెం.1 లో గల కాళోజీ పార్కులో కూడా నిర్వహణ పూర్తిగా లోపించిందన్నారు. పార్కులో పరిశుభ్రత లేక పోవడంతో పాటు వాకింగ్ ట్రాక్, జిమ్ ప్రాంతాల్లో వర్షపు నీటి పారుదల కోసం సరైన అవుట్ లెట్ లేకపోవడం కారణంగా నీరు నిల్వ ఉండి తటకం పరిస్థితి నెలకొందన్నారు. అలాగే చింత చెట్ల క్రింద సందర్శకుల కోసం కూర్చునే ఏర్పాట్లు చేయడం పర్యావరణ పరంగా సరైన విధానం కాదన్నారు. రెండు నెలలకు పైగా టైల్స్ అక్కడే పడి వున్నప్పటికీ ఎటువంటి పనులు కొనసాగడం లేదన్నారు. అత్యంత ఆందోళనకరమైన విషయం ఏమిటంటే అర్బన్ బయో డైవర్సిటీ డిపార్టుమెంటు బాధ్యతలు చేపట్టిన అధికారి పార్కులో ఉన్న సుమారు 500 జీవించి ఉన్న మొక్కలను తొలగించడం జరిగిందన్నారు. జీవ వైవిధ్య పరిరక్షణ లక్ష్యాలకు ఇది పూర్తిగా విరుద్ధమైన చర్య అన్నారు. ప్రజల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ, పిల్లలు, వృద్ధుల వినియోగాన్ని దృష్టిలో ఉంచుకొని పార్కులలో మొక్కలను నాటలని, వెంటనే పరిశుభ్రత, నిర్వహణ చర్యలు చేపట్టాలని, నిర్వీర్యమైన సౌకర్యాలను పునరుద్ధరించాలని, బాధ్యులపై చర్యలు తీసుకొని సమర్థవంతమైన పర్యవేక్షణ వ్యవస్థను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు సీతారాం ధూళిపాళ, గుట్టమీది నరేందర్,బొమ్ము ఉపేంద్రనాథ్ రెడ్డి, అందే లక్ష్మణ్ రావు, జై రామ్, షేక్ ఆరిఫ్, భాను చందర్, సుమనళిని, శ్రీశైలం, చెరుకూరి బాలాజీ, బిందు, దేవిప్రియ, శ్రీకర్ తదితరులు పాల్గొన్నారు.

# బస్తీ బాటలో బీఆర్ఎస్ ఫైర్..!

- సాయిబాబా నగర్‌లో మురికి పాలనకు ప్రజలు బలైపోతున్నారు
- అధికారుల నిర్లక్ష్యంపై ఎస్. వెంకటేష్, గుమ్మడి కుమార్ మండిపాటు

**గండిపేట్ : ( హైదరాబాద్ మిర్రర్ )**



రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని కాటేదాన్ డివిజన్ సాయిబాబా నగర్‌లో నిర్వహించిన బస్తీ బాట కార్యక్రమం అధికార యంత్రాంగం వైఫల్యాలను బహిర్గతం చేసింది. కాలనీల్లో పేరుకుపోయిన సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించిన బీఆర్ఎస్ నాయకులు ప్రభుత్వం, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. కాటేదాన్ డివిజన్ అధ్యక్షుడు ఎస్. వెంకటేష్, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ అధ్యక్షుడు గుమ్మడి కుమార్ మాట్లాడుతూ, ప్రజా పాలన పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. కాలనీల్లో ఎక్కడ చూసినా మురుగునీరు, మూసుకుపోయిన శివరేజ్ లైన్లు, పనిచేయని వీధి దీపాలు, శుభ్రం చేయని నాలాలు కనిపిస్తున్నాయని, ఇది ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. ఏళ్ల నాటి శివరేజ్ లైన్లు పూర్తిగా దెబ్బతిని రోడ్లపైకి మురుగునీరు ప్రవహిస్తుండటంతో ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారని అన్నారు. వర్షాకాలంలో పరిస్థితి మరింత దారుణంగా మారి కాలనీలు దుర్వాసనతో నిండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రైల్వే ట్రాక్ పక్కనున్న ఓపెన్ నాలాలు మట్టితో నిండిపోవడంతో విషసర్పాలు, విషపురుగులు ఇండ్లలోకి ప్రవేశిస్తున్నాయని, చిన్నపిల్లలు, మహిళలు భయంతో జీవిస్తున్నారని తెలిపారు. సమస్యలను ఎన్నోసార్లు అధికారులకు తెలియజేసినా ఎలాంటి స్పందన లేదని విమర్శించారు. స్థానిక ఎమ్మెల్యే అభివృద్ధి కోసం పార్టీ మారానని చెబుతున్నప్పటికీ, ప్రజలకు కనిపించే అభివృద్ధి ఎక్కడా లేదని ఎద్దేవా చేశారు. కాలనీల్లో కనీస మౌలిక సదుపాయాలు కూడా కల్పించలేకపోతే ప్రజా ప్రతినిధుల పనితీరు ఏమిటని ప్రశ్నించారు. తక్షణమే శివరేజ్ వ్యవస్థను ఆధునీకరించాలని, ఓపెన్ నాలాలను శుభ్రపరచాలని, వీధి దీపాలను మరమ్మతు చేయాలని, ప్రజల సమస్యలను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలని ఉన్నతాధికారులను డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని తమ సమస్యలను నాయకుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు నోముల రాము యాదవ్, మైలార్ దేవ్ పల్లి డివిజన్ యువజన అధ్యక్షులు అక్కెం రాఘవేందర్ యాదవ్, కొంపల్లి జగదీష్ నేత, ప్రవీణ్, ఉప్పల్ శ్రీను, ఏర్వ సరితా మహేష్ నేత, రామస్వామి, శ్రీను, నరేష్, భీమరాయుడు, ఆనంద్, బాలరాజ్, అశోక్ కుమార్, దిలీప్, శేఖర్, రాజు, మోహన్, బొంబాయి రవి, వెంకటరమణ, సూరి, అనిల్, శ్రీకాంత్ చారి, నాని, అఖిల్, సింహాచలం, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు......



# పడీత్ భూములు కాదు పంటలు పండే భూములు

- లక్డారం దళితుల భూములను గుంజుకోవద్దు: రుద్రారం శంకర్
- ఎస్టీపీ ప్లాంట్ కోసం దళితుల భూములు తీసుకోవడాన్ని వ్యతిరేకిస్తున్నాం
- ఎస్టీపీ కోసం భూముల స్వాధీనాన్ని వ్యతిరేకించిన రైతులు
- ముందస్తు నోటీసులు ఇవ్వలేదని ఆరోపణలు వెల్లువ
- దళితుల భూముల జోలికి వస్తే జాతీయ రహదారి దిగ్బంధం చేస్తాం
- లక్డారం దళితులకు కొత్త పట్టా పాస్ పుస్తకాలు ఇవ్వాలని డిమాండ్
- లక్డారం దళితులకు అండగా ఎస్సీ హక్కుల పరిరక్షణ సంఘం

**పటాన్‌చెరు, హైదరాబాద్ మిర్రర్ ప్రతినిధి జూన్ 14:**



సంగారెడ్డి జిల్లా, పటాన్‌చెరు మండలంలోనిలక్డారం గ్రామంలోని సర్వే నంబర్ 498లో ఉన్న 21 ఎకరాల 31 గుంటల దళితుల భూమిని ఎస్టీపీ అంటే మురుగునీటి శుద్ధి కేంద్రం ఏర్పాటు పేరుతో స్వాధీనం చేసుకోవద్దని షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సంఘం జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ రుద్రారం శంకర్ డిమాండ్ చేశారు. ఆదివారం నాడు ఆయన మరికొంత మంది నేతలతొ కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఈ భూమి పడీత్ భూమి కాదని, 1975 నుంచే దళితుల పేర్లపై పట్టా పాస్ పుస్తకాలు ఉన్న సాగుభూమి అని తెలిపారు. దశాబ్దాలుగా దళిత రైతులు పంటలు పండిస్తూ జీవనం సాగిస్తున్న భూమిని ప్రభుత్వం బలవంతంగా తీసుకోవడం అన్యాయమన్నారు. ఎస్టీపీ కోసం వేరే భూములు చూసుకోవాలని హితవుపలికారు. రాష్ట్ర ప్రభుత్వం దళితులకు 3 ఎకరాల భూమి ఇస్తామని చెబుతూ మరొక పక్కా దళితుల భూములు లాక్కోవడం సరికాదన్నారు. ప్రభుత్వం ఏ ప్రాజెక్ట్ చేపట్టిన దానికి దళితుల వద్ద ఉన్న భూములనే ఎందుకు తీసుకుంటున్నారని ప్రశ్నించారు. దళితుల అనుమతి లేకుండా, ఎలాంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండా భూమి స్వాధీనం చేసుకునే హక్కు ఎవరికీ లేదని స్పష్టం ఆయన స్పష్టం చేశారు. తాత ముత్తాల కాలం నుండి ఆ భూమిలో కాస్తులో ఉన్నారని గుర్తు చేశారు. మధ్యలో కుట్రపూరితంగా ఈ భూమిని "పడీత్ భూమి", "పొల్యూషన్ భూమి"గా రికార్డుల్లో నమోదు చేశారని ఆరోపించారు. సర్వే నంబర్ 498లోని మొత్తం 21 ఎకరాల 31 గుంటల భూమి దళితులకే చెందాలని, వారికి కొత్త పట్టా పాస్ పుస్తకాలు జారీ చేయాలని డిమాండ్ చేశారు. దళితులకు న్యాయం జరగకపోతే జాతీయ రహదారిని దిగ్బంధనం చేస్తామని హెచ్చరించారు. తాను గతంలో స్మశాన వాటిక కోసం కూడా పోరాటం చేశానని గుర్తుచేసిన రుద్రారం శంకర్, దళితుల భూములను ప్రైవేట్ వ్యక్తులకు లేదా ఇతర అవసరాలకు కేటాయిస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. అనంతరం షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు బయగల్ల బలవంత్ అడ్వకేట్ మాట్లాడారు. లక్డారం దళితులకు న్యాయం జరుగడానికి ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, మంత్రులను కలుస్తామని అన్నారు. వారు కూడ లక్డారం ప్రజలకు అండగా నిలవాలని కోరారు. అవసరమైతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కూడా కలిసి సమస్యను వివరిస్తామని తెలిపారు. షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సంఘం లక్డారం దళిత రైతులకు అండగా ఉంటుందని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ డప్పు యాదయ్య, జిల్లా నాయకులు బొడ్డుగారి రాములు, అలాగే తెలంగాణ అసైన్మెంట్ ల్యాండ్ ఓనర్స్ ప్రెసిడెంట్ ఎర్రోళ్ల శివం, గ్రామ రైతులు, మహిళా రైతులు, యువకులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఈ ఫోటో చూస్తుంటే... ఇచ్చిన మాట నిలబెట్టుకునేందుకు ప్రయాణిస్తున్న ఇద్దరు మనుషుల కంటే, తమ విజయాన్ని సమాజంతో పంచుకోవాలని నిర్ణయించుకున్న ఇద్దరు హృదయాలు కనిపిస్తున్నాయి.

**వెండితెరపై ప్రేమకథలు ఎన్నో చూస్తుంటాం... కానీ నిజ జీవితంలో ప్రేమకు బాధ్యతను జోడించి, ఆ బాధ్యతను సేవగా మార్చడం చాలా అరుదు.**

**తెలంగాణ జూన్ 14 హైదరాబాద్ మిర్రర్**




పెళ్లి సందర్భంగా అచ్చంపేట మండలంలోని ప్రభుత్వ పాఠశాలల 9వ, 10వ తరగతి విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందిస్తామని ఇచ్చిన మాటను ఎఱయిఎ ఙవజవతీఘిసశీఅఘి - ఘింఫ్రుఎఱఘి మీఘిఅఘిఅఘి నిలబెట్టుకున్నారు. దేవరకొండ ఫౌండేషన్ ద్వారా 180 మంది విద్యార్థులను ఎంపిక చేసి, వారి భవిష్యత్తుకు వెలుగు నింపే ప్రయాణంలో భాగమయ్యారు. సెలబ్రిటీలు అంటే కేవలం అభిమానుల ప్రేమను ఆస్వాదించే వ్యక్తులు మాత్రమే కాదని, సమాజానికి తిరిగి ఇవ్వాల్సిన బాధ్యత ఉన్న వ్యక్తులని మరోసారి చాటి చెప్పారు. ఈ రోజు ఆ 180 మంది విద్యార్థుల ముఖాల్లో మెరిసిన చిరునవ్వులు... రేపటి వారి విజయాలకు తొలి మెట్టు కావాలి. మాట ఇచ్చి మరిచిపోయే కాలంలో...మాట నిలబెట్టుకోవడం కూడా ఒక గొప్ప వ్యక్తిత్వం. చదువు మార్పును తీసుకొస్తుంది...ఆ మార్పుకు అండగా నిలిచే చేతులు మరింత గొప్పవి.

మొదటిపేజీ తరువాయి

## హైదరాబాద్ జంట జలాశయాలకు పెరిగిన వరద ప్రవాహం..

### అలర్ట్ జారీ

భారీ వర్షాలతో ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్‌కు తాజా ఇన్‌ఫ్లో

ప్రస్తుతం 800 క్యూసెక్కుల నీరు జలాశయాల్లోకి వస్తున్నట్టు వెల్లడి

మూసీ నది పరీవాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక

పరిస్థితిని నిశితంగా గమనిస్తున్నామని తెలిపిన జలమండలి అధికారులు

హైదరాబాద్ నగర శివారు ప్రాంతాల్లో శనివారం కురిసిన భారీ వర్షాలకు హైదరాబాద్ తాగునీటి అవసరాలు తీర్చే జంట జలాశయాలకు వరద ప్రవాహం పెరిగింది. ఉస్మాన్‌సాగర్ (గండిపేట), హిమాయత్‌సాగర్‌కు ఇన్‌ఫ్లో పెరగడంతో అధికారులు మూసీ నది పరీవాహక ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేశారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరికలు జారీ చేశారు. హైదరాబాద్ జలమండలి (ఎవీఔూదీ) అధికారులు ఎప్పటికప్పుడు నీటి మట్టాలను, ఇన్‌ఫ్లోను నిశితంగా గమనిస్తున్నారు. ఆదివారం ఉదయం 6 గంటల సమయానికి అందిన సమాచారం ప్రకారం.. జలాశయాల్లోకి సుమారు 800 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతోంది. ఉస్మాన్‌సాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం (ఖ్రీూ) 1,790 అడుగులు కాగా, ప్రస్తుతం 1,784.30 అడుగుల వద్ద నీరు ఉంది. అదేవిధంగా, హిమాయత్‌సాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం 1,763.50 అడుగులు కాగా, ప్రస్తుతం 1,760.60 అడుగుల వద్ద కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో జలమండలి ఎండీ అశోక్ రెడ్డి.. జీహెచ్ఎంసీ, రెవెన్యూ, పోలీస్, హైడ్రా (న్ణ=ూూ) విభాగాలను అప్రమత్తం చేశారు. అందరూ సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ రుతుపవనాల సీజన్‌లో జలాశయాలకు ఇదే మొదటి చెప్పుకోదగ్గ వరద ప్రవాహం. ప్రస్తుతానికి గేట్లు తెరిచేంత ప్రమాదం లేదని, ఒకవేళ పరిస్థితిని బట్టి గేట్లు ఎత్తివేయాల్సి వస్తే ఆ సమాచారాన్ని ముందుగానే ప్రజలకు తెలియజేస్తామని అధికారులు స్పష్టం చేశారు.

మొదటిపేజీ తరువాయి

## చిన్న తప్పులకూ ఉద్యోగ బహిష్కరణ సరికాదు: సుప్రీంకోర్టు

ఢిల్లీ, జూన్ 14 (ఆంధ్రజ్యోతి):

ఉద్యోగులపై క్రమశిక్షణా చర్యలకు సంబంధించి సుప్రీంకోర్టు (ాబజూతీవఎవ జశీబతీ) కీలక వ్యాఖ్యలు చేసింది. ఉద్యోగి చేసిన చిన్నతప్పులకు ఉద్యోగం నుంచి తొలగించడం అనేది అత్యంత కఠినమైన శిక్ష అని తెలిపింది. తీవ్రమైన దుష్ప్రవర్తన నిరూపితమైతేనే ఉద్యోగ బహిష్కరణ శిక్ష వేయాలని పేర్కొంది. చిన్నచిన్న తప్పులకు ఉద్యోగం నుంచి తీసేయడం అన్యాయమని చెప్పింది. ఉద్యోగి చేసిన తప్పు తీవ్రత, దాని ప్రభావం, పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని శిక్ష విధించాలని న్యాయస్థానం సూచించింది.'శిక్ష అనేది చేసిన తప్పుకు తగినట్లుగా ఉండాలి' అని సుప్రీంకోర్టు పేర్కొంది. ఉద్యోగిపై ఉన్న ఆరోపణల తీవ్రత ఆధారంగా మాత్రమే క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని, ప్రతి తప్పుకు ఉద్యోగ బహిష్కరణే పరిష్కారం కాదని ధర్మాసనం అభిప్రాయపడింది. క్రమశిక్షణా అధికారులు నిర్ణయాలు తీసుకునే సమయంలో న్యాయం, మానవత్వం రెండింటి మధ్య సమతుల్యత పాటించాలని సుప్రీంకోర్టు సూచించింది. ఉద్యోగి భవిష్యత్తు, కుటుంబ పరిస్థితులు తదితర అంశాలను కూడా పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొంది. ఈ వ్యాఖ్యలు ప్రభుత్వ, ప్రైవేటు రంగ ఉద్యోగులకు సంబంధించిన క్రమశిక్షణా చర్యల విషయంలో మార్గదర్శకంగా నిలిచే అవకాశం ఉందని న్యాయ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం అభినందనీయం:

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

పటాన్చెరు: హైదరాబాద్ మిర్రర్ దినపత్రిక జూన్ 14

పేద, మధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం ముత్తంగి పరిధిలోని బతుకమ్మ ఘాట్ వద్ద లావణ్య పద్మావతి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ శిబిరాల ద్వారా ప్రజలకు ఆరోగ్య పరీక్షలు, వైద్యుల సలహాలు, అవసరమైన మందులు ఉచితంగా అందడం వల్ల ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించి నివారించుకునే అవకాశం కలుగుతుందని తెలిపారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని, భవిష్యత్తులో కూడా మరిన్ని వైద్య శిబిరాలు నిర్వహించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ ఉపేందర్, మేరాజ్ ఖాన్, శ్రీనివాస్ రెడ్డి, సందీప్, సురేష్, రవి, తదితరులు పాల్గొన్నారు.




## టీచర్స్ కాలని హనుమాన్ ఆలయంలో స్వచ్ఛ భారత్

ఆర్మూర్, హైదరాబాద్ మిర్రర్, జూన్ 14 :-

ఆర్మూర్ పట్టణంలోని టీచర్స్ కాలనీలో గల దాసాంజనేయ ఆలయ ఆవరణలో ఆదివారం స్వచ్ఛ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయం ఆవరణలో పెరిగిన పిచ్చిమొక్కలు, పేరుకుపోయిన చెత్త చెదారాన్ని, ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించి శుభ్రపరిచారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది చిల్క కిష్టయ్య మాట్లాడుతూ ఆర్మూర్ మహాత్మ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ప్రతి వారం ఇటువంటి స్వచ్ఛ కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఆర్మూర్ మహాత్మ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సుంకె శ్రీనివాస్ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ కొరకు 58 వారాలుగా ఈ స్వచ్ఛ కార్యక్రమం నిర్విరామంగా కొనాగిస్తున్నామన్నారు. దీనికి స్థానికి ప్రజలు,తమ స్వచ్ఛంద సంస్థ సభ్యులు సహకరిస్తున్నారన్నారు. అనంతరం సుంకె శ్రీనివాస్ ను కాలని వాసులు శాలువాతో ఘనంగా సన్మానించారు.

## జగ్గారెడ్డి దమ్ముంటే ఇంటి దొంగ పేరు బయటపెట్టు

### ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

సంగారెడ్డి హైదరాబాద్ మిర్రర్ దినపత్రిక జూన్ 14



మీనాక్షికి ద్రోహం చేసింది మీ పార్టీ వాడేహరీష్ రావు నిజాలు చెబితే ఎందుకు ఉలికిపాటుప్రశ్నలకు సమాధానాలు లేకే డైవెర్షన్ పాలిటిక్స్ చేస్తున్నావ్పదవికోసం దిగజారి మాట్లాడుతున్నావుకాంగ్రెస్ అవినీతి, అక్రమాలపై సమాధానం ఇవ్వు జగ్గారెడ్డిమీనాక్షి నటరాజన్ వ్యవహారంపై సీఎం రేవంత్ రెడ్డి సిట్ విచారణకు ఆదేశించి నిజాలు బయటపెట్టాలిబీఆర్ఎస్ రాజకీయాలు చేస్తుందని విమర్శించే ముందు కాంగ్రెస్ పార్టీలో జరుగుతున్న అంతర్గత రాజకీయాలపై రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాలని బిఆర్ఎస్ ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ డిమాండ్ చేశారు.మీనాక్షి నటరాజన్‌కు అన్యాయం జరిగిందని కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతున్నప్పటికీ, ఆమె నామినేషన్ ప్రక్రియను అడ్డుకునేలా సమాచారం ఇచ్చింది తెలంగాణ కాంగ్రెస్ నాయకులేనన్న ఆరోపణలపై ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు.కామాలు, ఫుల్‌స్టాప్‌ల వల్లే నామినేషన్ ఆగిపోయిందని చెప్పడం ప్రజలను తప్పుదోవ పట్టించడమేలి " అని విమర్శించారు. జాతీయ పార్టీ ఇంచార్జి స్థాయి నాయకురాలి అఫిడవిట్‌లో తప్పులు జరగడం కాంగ్రెస్ వైఫల్యమేనని అన్నారు.అలాగే, సీఎం రేవంత్ రెడ్డికి సన్నిహితుడిగా చెప్పబడుతున్న వ్యక్తే మీనాక్షి నటరాజన్‌కు వెన్నుపోటు పొడిచాడనే ఆరోపణలపై కాంగ్రెస్ ఎందుకు మౌనం పాటిస్తోందని ప్రశ్నించారు. కాంగ్రెస్‌లో జరుగుతున్న అంతర్గత కుమ్ములాటలను దాచిపెట్టేందుకే బీఆర్ఎస్‌పై ఆరోపణలు చేస్తున్నారని ఆరోపించారు.దొంగతనం చేసింది బీజేపీ వాళ్లు , బురద జల్లేది బిఆర్ఎస్ అని అడ్డగోలు మాటలు మాట్లాడుతున్నారు. మధ్యప్రదేశ్ మంత్రులే ఆధారాలతో సహా మీ తెలంగాణ కాంగ్రెస్ నాయకులే సమాచారం ఇచ్చారని కుండబద్దలు కొడితే దానికి సమాధానం చెప్పే దమ్ము మీకు లేదు.హరీష్ రావు విమర్శలు ఊహాగానాలు కావు... ఆధారాలతోనే కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలు, అవినీతి అంశాలను ప్రజల ముందుకు తీసుకొస్తున్నారులి " అని పేర్కొన్నారు. కాంగ్రెస్‌లోని కోవర్టుల వ్యవహారాన్ని బయటపెట్టినందుకే హరీష్ రావుపై వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారని అన్నారు.మీనాక్షి నటరాజన్ వ్యవహారంపై సీఎం రేవంత్ రెడ్డి సిట్ విచారణకు ఆదేశించి నిజాలు బయటపెట్టాలని డిమాండ్ చేశారు.మీనాక్షి నటరాజన్ కు ద్రోహం చేసింది ముఖ్యమంత్రి వర్గమే అని తెలిసిన మీరెందుకు మాట్లాడడం లేదు జగ్గారెడ్డి మీ నోరు ఎవరు నొక్కేశారు ముఖ్యమంత్రి కోసం రూ.100 కోట్లతో నిర్మిస్తున్న గెస్ట్ హౌస్, యూనిఫామ్ టెండర్లు, ప్రభుత్వ వ్యయాలు, హెలికాప్టర్ అద్దె ఖర్చులులి వంటి అంశాలపై హరీష్ రావు లేవనెత్తిన ప్రశ్నలకు కాంగ్రెస్ సమాధానం చెప్పాలని కోరారు.సంగారెడ్డిలో ప్రజల చేతిలో ఓటమి పాలైన జగ్గారెడ్డికి, ప్రజల గుండెల్లో ఉంటూ ఆరు సార్లు భారీ మెజారిటీతో గెలిచిన ప్రజా నాయకుడు హరీష్ రావు ని విమర్శించే నైతిక హక్కు లేదని వ్యాఖ్యానించారు.రేవంత్ రెడ్డి లాగా దొంగ హామీలిచ్చి , అబద్దాలు చెప్పి, ఢిల్లీ వాళ్ల కాళ్లు మొక్కి పదువులు తెచ్చుకుని అలవాటు మిదిహరీశ్ రావు ఎప్పుడు రైతులు, పేదల పక్షాన పోరాడుతూ ప్రజల మధ్యనే ఉండే నాయకుడు. కానీ మీరు మాత్రం పదవికోసం ఢిల్లీ నాయకుల చుట్టూ తిరుగుతూ సీఎం రేవంత్ రెడ్డి ప్రాపకం కోసం ఆరాటపడుతున్నారు. ఎవరైనా కోవర్టులు ఉంటే తోడ్కలు తీస్తామని జగ్గారెడ్డి ప్రగల్భాలు పలుకుతున్నారు. మీకు నిజంగా అంత దమ్ముంటే , ముందుగా సీటు రాకుండా అడ్డుకున్న ఆ ముఖ్యమంత్రి అనుచరుడైన కోవర్టు పేరు బయటపెట్టండి.రేవంత్ రెడ్డిని టీడీపీ కోవర్ట్ అని, పార్టీని నాశనం చేయడానికి వచ్చిన బ్లాక్ మెయిలర్ అని గాంధీ భవన్ మెట్లు మీద కూర్చొని తిట్టిన జగ్గారెడ్డి.. పదవి కాపాడుకోవడం కోసం అదే రేవంత్ రెడ్డికి వంతపాడటం మీ దిగజారుడుతానికి నిదర్శనం.ఫార్మాసిటీ రద్దుతో రాష్ట్రానికి రావాల్సిన పరిశ్రమలు, ఉద్యోగాలు ఇతర రాష్ట్రాలకు వెళ్లిపోయాయని, రైతులు--పేదలు--యువత సమస్యలపై సమాధానం చెప్పలేక కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి ఇలాంటి కుంటి సాకులు చెబుతూ మీడియా ముందు అడ్డగోలుగా మాట్లాడుతున్నారు.

## డా.బి.ఆర్ అంబేద్కర్ గొప్పతనం ప్రతి దేశ పౌరుడు తెలుసుకోవాలి

జర్నలిస్ట్ - మల్యాల సతీష్ కుమార్

స్మరణతో పాటుగా ఆచరణలో కూడా ముందుండాలి

బడుగు బలహీన వర్గాల ప్రజలు ఐక్యతతో ముందుకు సాగాలని పిలుపు

జగిత్యాల జిల్లా ప్రతినిధి జూన్ 14,హైదరాబాద్ మిర్రర్:

జగిత్యాల జిల్లా కేంద్రంలో ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్, డిక్కీ ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం నిర్వహించే అంబేద్కర్ స్మరణ కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి, మెట్రో ఉదయం జిల్లా స్టాఫ్ రిపోర్టర్, సిఎంపి న్యూస్ ఛానెల్ అధినేత మల్యాల సతీష్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై రాజ్యాంగ నిర్మాత డా. బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులు అర్పించారు.

**ఈ సందర్భంగా సతీష్ కుమార్ మాట్లాడుతూ..**

దేశంలోని బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అంబేద్కర్ జీవితాంతం పోరాడారని,భారత రాజ్యాంగం ద్వారా ప్రతి పౌరుడికి సమానత్వం, స్వేచ్ఛ, సామాజిక న్యాయం కల్పించేందుకు ఆయన విశేష కృషి చేశారని, మూక్ నాయక్, జనతా,బహిష్కృత భారత్ వంటి పత్రికలతో పీడిత ప్రజల సమస్యలపై ప్రశ్నించారని, రాజ్యాంగం కల్పించిన హక్కులు ప్రజలు తెలుసుకోవాలని, ఈ రోజుల్లో కూడా కుల వివక్ష చూపించే కొందరు మూర్ఖులు ఉన్నారని వారు అంబేద్కర్ గొప్పతనం తెలుసుకొని మాట్లాడాలని సూచించారు.అంబేద్కర్ త్యాగాలు, రాజ్యాంగ రూపాకల్పనలో అంబేద్కర్ పాత్ర చారిత్రాత్మకమని,సమాజంలో ఐక్యత, సోదరభావం పెంపొందాలని, బహుజనులు రాజ్యాంగం పట్ల అవగాహన పెంపొందించుకుంటూ సమిష్టిగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. యువత అంబేద్కర్ ఆలోచనలను అధ్యయనం చేసి సమాజాభివృద్ధికి ఉపయోగించుకోవాలని సూచించారు.

**డిక్కీ జిల్లా కో-ఆర్డినేటర్ నల్ల శ్యామ్ మాట్లాడుతూ**

సమానత్వం, స్వేచ్ఛ, సామాజిక న్యాయం వంటి విలువలను దేశ ప్రజలకు అందించిన మహనీయుడు అంబేద్కర్ అని అన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. అంబేద్కర్ భావజాలాన్ని ప్రజల్లో విస్తృతంగా




చాటేందుకు ప్రతి ఆదివారం ఈ స్మరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.అంబేద్కర్ ఆశయాల సాధనకు విద్య, చైతన్యం, సామాజిక ఐక్యత అవసరమని, యువత ఆయన బాటలో నడిచి సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి మరియు పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్,మట్టిపూలు పత్రిక సంపాదకులు తక్కళ్ళ దేవయ్య, తెలంగాణ శక్తి ఎడిటర్ ఆనంతుల కాంతారావు, మాల మహానాడు అఫ్ ఇండియా జిల్లా అధ్యక్షులు చిత్తారి ప్రభాకర్, బిఎస్పి జిల్లా అధ్యక్షులు బొల్లంపల్లి సంపత్ కుమార్, దళిత క్రిస్టియన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ముద్దమళ్ళ ఆనంద్ ప్రవీణ్ కుమార్, 16వ వార్డు కౌన్సిలర్ దుమాల రాజ్ కుమార్, బొల్లం ప్రభాకర్, రుద్ర మనోహర్, సుంకరిపల్లి అశోక్, సిరికొండ మాజీ సర్పంచ్ దాసరి లచ్చయ్య, దమ్మ నర్సయ్య,న్యాయవాది రాగం రమేష్, దాసరి శ్రీనివాస్, దాసరి హరి,దాసరి రమేష్, తదితర అంబేద్కర్ వాదులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గుర్తురు గ్రామానికి చెందిన యువకుడు దుర్మరణం

తొర్రూరు హైదరాబాద్ మిర్రర్ దినపత్రిక , జూన్ 14:

తొర్రూరు - నర్సంపేట ప్రధాన రహదారిపై ఆదివారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది ఈ ప్రమాదంలో తొర్రూరు మండలం గుర్తురు గ్రామానికి చెందిన నవీన్ అనే యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. నవీన్ తన బైక్‌పై ప్రయాణిస్తుండగా ప్రమాదవశాత్తు అదుపుతప్పి కిందపడిపోయాడు. ప్రమాదం జరిగిన తీవ్రతకు నవీన్ తలకు బలమైన గాయాలు కావడంతో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. ఘటనా స్థలంలో బైక్ పూర్తిగా ధ్వంసమై పడి ఉంది. ఈ ప్రమాదంపై సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే అక్కడికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. నవీన్ మృతితో గుర్తురు గ్రామంలో తీవ్ర విషాద ఛాయలు అలముకున్నాయి.



## బూత్ లెవెల్ ఏజెంట్ల శిక్షణ తరగతుల్లో పాల్గొన్న

### ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే విజయరమణ రావు

పెద్దపల్లి జిల్లా బ్యూరో,జూన్ 14,హైదరాబాద్ మిర్రర్

పెద్దపల్లి జిల్లా,ఎన్టీపీసీ ప్రాంతంలో శ్రీమయి కన్వెన్షన్లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆదేశాల మేరకు పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ అధ్యక్షతన నిర్వహిస్తున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ పై కాంగ్రెస్ పార్టీ జిల్లా బూత్ లెవెల్ ఏజెంట్ల శిక్షణ తరగతుల్లో రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ప్రభుత్వ సలహాదారులు హరికర వేణు గోపాల్ మరియు ఇంచార్జీలతో కలిసి పాల్గొన్న ప్రభుత్వ విప్,పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు.ఈ కార్యక్రమంలో పలు కార్పొరేషన్ల చైర్మన్లు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, రామగుండం మేయర్, మున్సిపల్ చైర్మన్లు, మార్కెట్ కమిటీ చైర్మన్లు మరియు బూత్ లెవెల్ ఏజెంట్లు, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణా నదిలో పడవ ప్రమాదం బాధాకరం -- వైయస్ జగన్

తెలంగాణ హైదరాబాద్ మిర్రర్ దినపత్రిక జూన్ 14



పల్నాడు జిల్లా పెదకూరపాడు నియోజకవర్గంలోని కోనూరు వద్ద కృష్ణా నదిలో జరిగిన పడవ ప్రమాదం విషాదకరమని మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధ్యక్షులు శ్రీ వైయస్ జగన్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.ఓ కుటుంబ వేడుకకు హాజరైన బంధువులు పడవలో ప్రయాణిస్తుండగా ప్రమాదం చోటుచేసుకుని ఇద్దరు మృతి చెందడం, మరో ఇద్దరు గల్లంతవడం బాధాకరమన్నారు. మృతుల కుటుంబాలకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.గల్లంతైన వారిని సురక్షితంగా గుర్తించేందుకు ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టాలని వైయస్ జగన్ కోరారు. సహాయక బృందాలు, అధికారులు సమన్వయంతో పనిచేసి గాలింపు చర్యలను వేగవంతం చేయాలని సూచించారు..ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ప్రభుత్వం తక్షణమే ఆర్థిక సాయం అందించి అన్ని విధాలుగా అండగా నిలవాలని ఆయన కోరారు...

## బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరికలు

దేవరకద్ర, జూన్ 14 హైదరాబాద్ మిర్రర్:

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ పరిధిలోని చిన్న చింత కుంట మండలం ఫర్దిపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆదివారం దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే జిఎంఆర్ పార్టీ కండువాలు కప్పి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ సమక్షంలో కుర్వ అంజి,కుర్వ తిరుపతి,కుర్వ మల్లేష్,కుర్వ శివ,కుర్వ లక్ష్మణ్, కుర్వ శివరాజు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే జిఎంఆర్ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరామని పేర్కొన్నారు.



# భీంగల్ అభివృద్ధిపై కాంగ్రెస్ నిర్లక్ష్యం బిఆర్ఎస్ ఆగ్రహం

**100 పడకల ఆస్పత్రిని నెల రోజుల్లో ప్రారంభించకుంటే కాంగ్రెస్ నేతలను భీంగల్‌లో ప్రజలు తిరగనివ్వరు**

**నిలిచిపోయిన అభివృద్ధి పనులు వెంటనే పూర్తి చేయాలి.. లేకుంటే ప్రజలతో కలిసి ఉద్యమం తప్పదు : ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి హెచ్చరిక**



**హైదరాబాద్ మిర్రర్ న్యూస్ జూన్ 14 :**

నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గంలోని భీంగల్ పట్టణంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంజూరై చేపట్టిన అభివృద్ధి పనులు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పూర్తిగా నిలిచిపోయాయని బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి తీవ్ర ఆవేదన, ఆగ్రహం వ్యక్తం చేశారు.భీంగల్ పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి 100 పడకల ఆస్పత్రి, ఇంటిగ్రేటెడ్ వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్, బస్ డిపో,సీసీ రోడ్లు, డ్రైనేజీలు,బడా భీంగల్ బ్రిడ్జి తదితర అభివృద్ధి పనులను పరిశీలించిన అనంతరం ఎల్‌జే ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.భీంగల్,పరిసర మండలాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్,వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావును ఒప్పించి రూ.35 కోట్ల వ్యయంతో 100 పడకల ఆస్పత్రిని మంజూరు చేయించామని తెలిపారు.ఇందులో రూ.22 కోట్లతో భవన నిర్మాణం,రూ.5 కోట్లతో వైద్య పరికరాల కొనుగోలు, రూ.8 కోట్లతో ఇతర సౌకర్యాల కోసం నిధులు కేటాయించామని, కేవలం ఏడాది కాలంలోనే 75 శాతం పనులు పూర్తి చేసి కాంట్రాక్టర్‌కు రూ.13 కోట్ల బిల్లులు కూడా చెల్లించామని వివరించారు.అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండున్నర సంవత్సరాలుగా మిగిలిన 25 శాతం పనులను కూడా పూర్తి చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. మున్సిపల్ ఎన్నికల సమయంలో పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మూడు నెలల్లో ఆస్పత్రి పనులు పూర్తి చేసి ప్రారంభిస్తామని ప్రజలకు హామీ ఇచ్చారని, ఎన్నికల ఫలితాలు వచ్చి నాలుగు నెలలు గడిచినా ఆ హామీ అమలు కాలేదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీల మాదిరిగానే మహేష్ కుమార్ గౌడ్ కూడా మాట తప్పారని ఆరోపించారు.భీంగల్ పట్టణంలోని పాత తహసీల్దార్ కార్యాలయ స్థలంలో రూ.3 కోట్లతో 108 దుకాణాలతో కూడిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణాన్ని ప్రారంభించామని, మున్సిపాలిటీకి శాశ్వత ఆదాయం వచ్చేలా మరో రూ.3 కోట్లతో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేశామని తెలిపారు. అయితే కాంట్రాక్టర్లకు రావాల్సిన బిల్లులు కాంగ్రెస్ ప్రభుత్వం చెల్లించకపోవడంతో రెండున్నర సంవత్సరాలుగా పనులు పూర్తిగా నిలిచిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు.గతంలో ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ సహకారంతో రూ.210 కోట్ల వ్యయంతో భీంగల్ బస్ డిపోను పునరుద్ధరించి బీఆర్ఎస్ హయాంలో విజయవంతంగా నడిపించామని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంతో అది నిర్వీర్యమైందన్నారు. ఎన్నికల సమయంలో బస్ డిపోను పూర్తిస్థాయిలో నడుపుతామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ నాయకులు నేటికీ ఆ ఊసే ఎత్తడం లేదని మండిపడ్డారు.గత ప్రభుత్వంలో భీంగల్ మున్సిపాలిటీ పరిధిలో రూ.11.50 కోట్లతో సీసీ రోడ్లు, డ్రైనేజీలు,ఇతర అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయించామని, మంత్రి సీతక్క చేత హడావుడిగా ప్రారంభోత్సవాలు చేసి కంకర పోసిన రోడ్లను ఆరు నెలలు గడిచినా పూర్తి చేయలేదని విమర్శించారు. వరదలకు దెబ్బతిన్న బడా భీంగల్ బ్రిడ్జి మరమ్మతులను కూడా ఏడాది దాటినా చేపట్టకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమని అన్నారు.జూలై 14లోపు 100 పడకల ఆస్పత్రిని ప్రారంభించడంతో పాటు ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పనులు, బస్ డిపో పునరుద్ధరణ,సీసీ రోడ్లు,డ్రైనేజీలు, బడా భీంగల్ బ్రిడ్జి మరమ్మతులు పూర్తి చేయాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. లేనిపక్షంలో భీంగల్ పట్టణ,మండల ప్రజలు,బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజాసంఘాలను కలుపుకొని కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉధృత ఆందోళనలు, ప్రజాపోరాటాలు చేపడతామని, కాంగ్రెస్ నాయకులను ఎక్కడికక్కడ నిలదీస్తామని వేముల ప్రశాంత్ రెడ్డి తీవ్ర హెచ్చరిక జారీ చేశారు.

## బదిలీలపై విధుల్లో చేరిన అధికారులు జిల్లా ఎస్పీను మర్యాదపూర్వకంగా కలిసిన సందర్భంఇటీవల జరిగిన బదిలీల నేపథ్యంలో కొత్త పోస్టింగ్‌లలో బాధ్యతలు స్వీకరించిన

**పలువురు పోలీసు అధికారులు మహబూబ్‌నగర్ జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా పోలీసు అధికారి డి.జానకి, మర్యాదపూర్వకంగా కలిశారు.**

**(మహబూబ్‌నగర్ హైదరాబాద్ మిర్రర్ దినపత్రిక జూన్ 14)**

సీసీఎస్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న కృష్ణయ్య మహిళా పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించారు. అలాగే మహబూబ్‌నగర్ ట్రాఫిక్ సబ్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న భాస్కర్ రెడ్డి దేవరకద్ర పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్‌గా బాధ్యతలు చేపట్టారు. దేవరకద్ర పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న నాగన్న సబ్ ఇన్‌స్పెక్టర్ భూత్పూర్ పోలీస్ స్టేషన్‌కు బదిలీపై వెళ్లి, అక్కడ విధులు నిర్వహిస్తున్న చంద్రశేఖర్ నుండి చార్జ్ స్వీకరించి తన కొత్త బాధ్యతలను చేపట్టారు.ఈ సందర్భంగా అధికారులు జిల్లా ఎస్పీ ను మర్యాదపూర్వకంగా కలవగా, జిల్లా ఎస్పీ డి.జానకి, వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలకు మరింత సమర్థవంతమైన పోలీసు సేవలు అందించడంతో పాటు, శాంతిభద్రతల పరిరక్షణలో నిబద్ధతతో పనిచేయాలని, ప్రజల విశ్వాసాన్ని మరింత పెంపొందించే విధంగా విధులు నిర్వహించాలని సూచించారు.




# జొన్నల కొనుగోళ్లలో రికార్డు సృష్టించిన ఆదిలాబాద్ జిల్లా

**రైతులకు రూ.270 కోట్లకు పైగా చెల్లింపులుకొనుగోలు కేంద్రాల సంఖ్య 16 నుంచి 26కు పెంపులి -- 73 వేల మెట్రిక్ టన్నుల జొన్నల సేకరణ**

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**ఆదిలాబాద్ జిల్లా హైదరాబాద్ మిర్రర్ దినపత్రిక జూన్ 14**

రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ జొన్నల కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించిన ఫలితంగా ఈ యాసంగి సీజన్‌లో జొన్నల కొనుగోళ్లు రికార్డు స్థాయికి చేరుకున్నాయని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదివారం ఒక ప్రకటన లో తెలిపారు.రైతులు పండించిన జొన్నలకు గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు, పంట విక్రయంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందన్నారు. గత యాసంగి సీజన్‌లో జిల్లాలో 16 కొనుగోలు కేంద్రాలు ఉండగా, ఈ ఏడాది వాటి సంఖ్యను 26కు పెంచినట్లు తెలిపారు. దీంతో రైతులు తమ సమీప ప్రాంతాల్లోనే పంటను విక్రయించుకునే అవకాశం లభించిందన్నారు.గత యాసంగి-2025లో జిల్లాలోని 16 కొనుగోలు కేంద్రాల ద్వారా 56,017 మెట్రిక్ టన్నుల జొన్నలను సేకరించగా, యాసంగి-2026లో 26 కొనుగోలు కేంద్రాల ద్వారా 73,094 మెట్రిక్ టన్నుల జొన్నలను కొనుగోలు చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. అలాగే గత ఏడాది 56,017 మెట్రిక్ టన్నుల జొన్నలను రవాణా చేయగా, ఈ ఏడాది 67,222 మెట్రిక్ టన్నుల జొన్నలను రవాణా చేసినట్లు తెలిపారు.జొన్నల కొనుగోళ్ల కోసం గత ఏడాది రూ.188.83 కోట్లను రైతులకు చెల్లించగా, ఈ ఏడాది రైతులకు రూ.270.37 కోట్ల మేర చెల్లింపులు చేసినట్లు వెల్లడించారు. రైతులకు సకాలంలో చెల్లింపులు జరిగేలా జిల్లా యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపట్టిందని, రైతుల ఆర్థికాభివృద్ధి, వ్యవసాయ రంగ బలోపేతమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని కలెక్టర్ స్పష్టం చేశారు.జొన్నల కొనుగోలు ప్రక్రియను విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, పౌర సరఫరాల శాఖల అధికారులు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, రైతు సంఘాలు, రైతులకు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అభినందనలు తెలిపారు.



## "ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడం అలవాటుగా మార్చుకున్న వ్యక్తి సమ్మన్న...

**సర్పంచ్ సునీత కుమార్**

**కేసముద్రం,జూన్ 14, హైదరాబాద్ మిర్రర్:**

కేసముద్రం మండలం ఉప్పరపల్లి గ్రామానికి చెందిన సారయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా,ఆయన కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది. కుటుంబానికి ఆధారంగా ఉన్న వ్యక్తిని కోల్పోవడంతో భార్య అమల,కుమార్తె ప్రియ, తల్లి ఉప్పమ్మలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.సారయ్య అంత్యక్రియలను నిర్వహించేందుకు కూడా కుటుంబ సభ్యులకు ఇబ్బందులు ఎదురవడంతో గ్రామస్తులు,దాతలు స్వచ్ఛందంగా విరాళాలు సేకరించి అంతిమయాత్రలను నిర్వహించారు.ఈ విషయం సామాజిక సేవకుడు చిలువేరు సమ్మిగౌడ్ దృష్టికి రావడంతో వెంటనే స్పందించారు.ప్రస్తుతం సమ్మిగౌడ్ అత్యవసర పనుల నిమిత్తం అందుబాటులో లేకపోయినప్పటికీ,బాధలో ఉన్న ఆ కుటుంబాన్ని మరవకుండా తన ఫౌండేషన్ సభ్యులను ప్రత్యేకంగా పంపించి సమ్మిగౌడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తక్షణ సాయంగా బియ్యం పంపిణీ చేయించారు. అవసరంలో ఉన్న కుటుంబానికి అండగా నిలుస్తూ తన మానవత్వాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా సమ్మిగౌడ్ తరపున వెళ్లిన ఫౌండేషన్ సభ్యులు కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.కష్టకాలంలో వారు ఒంటరిగా లేరని, సమ్మిగౌడ్ ఫౌండేషన్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా కల్పించారు.ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ, "ప్రజల సమస్యలపై ఎప్పుడూ స్పందించే సమ్మిగౌడ్,తాను అందుబాటులో లేకపోయినా బాధలో ఉన్న ఈ కుటుంబాన్ని మరవకుండా వెంటనే సహాయం అందించడం అభినందనీయమని పేర్కొన్నారు.కష్టాల్లో ఉన్న వారికి అండగా నిలవడం ద్వారా సమ్మిగౌడ్ నిజమైన సేవా నాయకుడిగా గుర్తింపు పొందుతున్నారని, ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని కొనియాడారు."ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సునీత కుమార్,8వ వార్డు సభ్యులు పలుస పద్మ వెంకన్న, 9వ వార్డు సభ్యులు తండా సంపత్,12వ వార్డు సభ్యులు మంద ప్రవీణ్, మంద విక్రమ్, అడపా రమేష్,మంద సాయిబాబా, అంకిరెడ్డి రాంబాబు,నూకల లింగస్వామి, గద్దల హరీష్, కార్తీక్, దుర్గయ్య సురేష్, ప్రభాకర్, వెన్ను సురేందర్, పిట్టల సందీప్ తదితరులు పాల్గొన్నారు.



## నియోజకవర్గం పక్కదే... హోమ్ మంత్రి మీరే... ఇద్దరు బిడ్డల తల్లి మీరు... ఒక గంట పిల్లలు కనిపించకపోతేనే తల్లి మనసు తల్లడిల్లిపోతుంది కానీ తుని లో ఈ చిన్నారి కనిపించక వారం అయ్యింది...

**మీకు కించిత్ భాధ కలగడం లేదా. కుక్క తోక పట్టుకుని గోదారి ఈది నట్టు పెంపుడు కుక్కకీ ట్రాకర్ అమర్చి వెతకడం అంటే ఏమంటారు ఇప్పుడు అది చనిపోయింది.**

**అమరావతి హైదరాబాద్ మిర్రర్ దినపత్రిక జూన్ 14**



అది ఏమైనా ట్రైనింగ్ ఉన్నా కుక్క కాదు కదా 2ఏళ్ల పిల్ల అడుగులు కూడా సరిగా వేయలేదు అడవి లోకి వెళ్తుందా ఆడపిల్లల పట్ల... 6 నెలలు నుండి 60 ఐనా చాలా అమానుషంగా ప్రవర్తిస్తున్న మానవ మృగాలు ఉన్నారు."అలాంటి ఆ కోణం లో దర్యాప్తు చేయాలి కదా... మీకు హోమ్ మంత్రి ఎందుకు ఇచ్చారు" పసి పిల్ల కోసం కనీసం తెలుసుకోలేని వ్యవస్థ లో ఉన్నాము... మంత్రి గారి కుక్క కనిపించక పోతే అర్ద గంటలో వెతికి పట్టుకుంటారు. సామాన్యుడి బిడ్డ కాబట్టి వారం ఐనా తెలియలేదా... చాలా తెలివైన పరివారం ఉంది ప్రభుత్వం లో.. మేధావులు ఉన్నారు. ఎవరికి అంతు పట్టని రహస్యమా... ఇది చాలా దారుణం... ఈ పోస్ట్ ని కూడా రాజకీయం చేయకండి.. నేను మానవత్వం ఉన్న ఒక మనిషిగా మాత్రమే రియాక్ట్ అయ్యాను..దీనికి కూడా చెత్త రాతలు రాసే గొప్పోళ్ళకి చెబుతున్న.

# సొంత అక్క బావ వేధింపులతో యువకుడి ఆత్మహత్య

**మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా హైదరాబాద్ మిర్రర్ దినపత్రిక జూన్ 14**

జవహర్నగర్ లో విషాద ఘటన చోటుచేసుకుంది. అదనపు కట్నం కోసం సొంత అక్క, బావ, వారి కుటుంబ సభ్యుల వేధింపులు తట్టుకోలేక నవీన్ (29) అనే యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, అక్క రెండో వివాహ సమయంలో కట్నకానుకలు ఇచ్చినప్పటికీ మరింత కట్నం కావాలని నవీన్ కుటుంబాన్ని వేధించారు. 'కట్నం ఇవ్వలేనివాడివి బతకడం ఎందుకు?' అంటూ అవమానించడంతో పాటు ఖాళీ చెక్కులపై సంతకాలు చేయించుకున్నారు. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన నవీన్ శనివారం తాను పనిచేస్తున్న గోదాంలో ఉరేసుకుని ప్రాణాలు తీసుకున్నాడు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



# అక్షితను ఆశీర్వదించిన ఎస్ఐ నాగన్న

**దేవరకద్ర, జూన్ 14 హైదరాబాద్ మిర్రర్:**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండలం కోయిల్ సాగర్ లో ఆదివారం కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు కోయిల్ సాగర్ చందు గౌడ్ కూతురు అక్షితను దేవరకద్ర నుండి భూత్పూర్ కు బదిలీపై వెళ్లిన ఎస్ ఐ నాగన్న ఆశీర్వదించారు. చందు గాడ్ కూతురు అక్షిత శుభకార్యానికి ఎస్ఐ హాజరు కాలేదు. దీంతో ఆయన కోయిల్ సాగర్ కు వచ్చి అక్షితను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఇంటికి వచ్చిన ఎస్ఐ నాగన్నను చందు గౌడ్ ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు.





## సోమదుల రాజు కుటుంబానికి కందుల సంధ్యారాణి ఆదేశాల మేరకు ఆర్ష ఫౌండేషన్ ఆర్థిక సహాయం"

**గోదావరిఖని జూన్ 14 హైదరాబాద్ మిర్రర్**

రామగుండం నగరంలోని 38వ డివిజన్‌కు చెందిన సోమదుల రాజు ఇటీవల అనారోగ్యంతో మరణించగా, వారి కుటుంబాన్ని పరామర్శిస్తూ కందుల సంధ్యారాణి ఆదేశాల మేరకు ఆర్ష ఫౌండేషన్ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు హర్ష బూడిద రూ.5,000 ఆర్థిక సహాయాన్ని మృతుడి సతీమణికి అందజేశారు.ఈ సందర్భంగా హర్ష బుడిద మాట్లాడుతూ, కుటుంబ పెద్దను కోల్పోయిన ఆ కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, కష్టకాలంలో బాధిత కుటుంబాలకు అండగా నిలవడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ప్రజాసేవే లక్ష్యంగా ఆర్ష ఫౌండేషన్ నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ అవసరమైన వారికి సహాయ సహకారాలు అందిస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బస్తీ పెద్దలు ప్రకాష్ ,సూర్యనారాయణ,గణేష్ , రాహుల్,సాగర్,వెంకటేష్ ,కిరణ్,కుమార్,రాము ఆర్ష ఫౌండేషన్ సభ్యులు మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## అంతర్జాతీయ రక్తదాతల దినోత్సవ సందర్భంగా 225 రక్తదాన శిబిరాలు నిర్వహించిన యాదవ రాజుకు ఘన సన్మానం

**గోదావరిఖని జూన్ 14 హైదరాబాద్ మిర్రర్,**

నేషనల్ యూత్ ప్రాజెక్టు మరియు నిఫా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కన్నెవేని యాదవరాజును అంతర్జాతీయ రక్తదాతల దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కొలగాని శ్రీనివాస్ మరియు ఎన్ వై ఫీ ,నిఫాసభ్యులు ఘనంగా సన్మానించడం జరిగింది. మేయర్ క్యాంపు కార్యాలయంలో. ముఖ్యముగా తాను 70సార్లు రక్తదానం చేసి గత 3సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి , మరియు ఎన్ ఎస్ ఎస్ మరియు ఎస్ సి సివివిధ స్వచ్ఛంద సంస్థల, యువజన సంఘాల సహకారంతో 225 కు పైగా రక్తదాన శిబిరాలు నిర్వహించి నందులకు వారిని అభినందిస్తూ, వారు యువత కు ఎప్పుడు ప్రేరణను ఇస్తూ యువతను సేవమార్గంలోకి తీసుకొని వస్తున్నందుకు. వారు యువతకు ఆదర్శం అని యాదవరాజు సేవలను కొనియాడారు. ముఖ్యంగా ఈ రక్తదాన శిబిరాలు అన్ని కూడా ప్రభుత్వ ఆసుపత్రుల్లో నిర్వహించడం , ఆపదలోవున్న పేదవారికి ఆరక్తం ఉపయోగపడటం , ఎంతో మేలు జరిగిందని ప్రశంశలు కురిపించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి, ఎండి తాహీర్ పాషా, రాజశేఖర్, తదితరులు పాల్గొని యాదవరాజును అభినందించారు. ఈ సందర్భంగా తనను అభిమానించిన వారందరికీ యాదవరాజు గారు ధన్యవాదములు తెలియజేశారు.



# నందిపేటలో ఇనుప రాడ్లతో కలకలం.. యువకుడిపై ఏడుగురి దాడి

## పాత కక్షలే కారణమా?.. తీవ్ర గాయాలతో బాధితుడు ఆస్పత్రికి.. ఘటనపై పోలీసులు దర్యాప్తు

**హైదరాబాద్ మిర్రర్ న్యూస్, జూన్ 14:**

నిజామాబాద్ జిల్లా నందిపేట మండల కేంద్రంలో ఆదివారం ఇనుప రాడ్లతో ఘటన తీవ్ర కలకలం రేపింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం,ఒంటరిగా ఉన్న ఓ యువకుడిపై ఏడుగురు వ్యక్తులు ఒక్కసారిగా ఇనుప రాడ్లతో దాడికి పాల్పడ్డారు.ఈ దాడిలో బాధితుడు తీవ్రంగా గాయపడగా,అతని పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించి దర్యాప్తు ప్రారంభించారు.పాత కక్షల నేపథ్యంలోనే ఈ దాడి జరిగినట్లు ప్రాథమిక సమాచారం వెలుగులోకి వచ్చినప్పటికీ,పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.ఘటనకు సంబంధించిన మరిన్ని వివరాలను పోలీసులు సేకరిస్తున్నారు.




# ఘనంగా సయ్యదా జువేరియా అంజుమ్, షేక్ వసీంల వివాహం

## ఖాజీ మహమ్మద్ ఇస్మాయిల్ నిజామీ వైస్ ప్రెసిడెంట్,గోదావరిఖని

**పెద్దపల్లి జిల్లా బ్యూరో,జూన్ 14,హైదరాబాద్ మిర్రర్**

జమాత్ ఇస్లామీ హింద్ తెలంగాణ రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి జనాబ్ సయ్యద్ తన్వీరుల్ హక్ సాహెబ్ కుమార్తె సయ్యదా జువేరియా అంజుమ్ వివాహం షేక్ వసీం అనే యువకుడితో అత్యంత వైభవంగా మరియు ధార్మిక వాతావరణంలో జరిగింది.తేదీ 13-06-2026 శనివారం నాడు టోలిచౌకిలోని ఇస్లామిక్ సెంటర్ మసీదులో వీరి నిఖా (వివాహం) వేడుక నిర్వహించబడింది. ఈ పవిత్ర వివాహ మహోత్సవంలో జమాత్ ఇస్లామీ హింద్ జాతీయ డైరెక్టర్ మౌలానా హమీద్ మహ్మద్ ఖాన్ సాహెబ్ ముఖ్య అతిథిగా విచ్చేసి 'ఖుత్బా-ఎ-నిఖా' (వివాహ ప్రసంగం) చేశారు.ఇస్లాం ధర్మంలో వివాహ బంధం యొక్క ప్రాముఖ్యతను,వధూవరుల బాధ్యతలను ఆయన ఈ సందర్భంగా వివరించి,నూతన దంపతులను ఆశీర్వదించారు.

**అత్తాపూర్‌లో ఘనంగా వలీమా విందు**

నిఖా అనంతరం హైదరాబాద్ అత్తాపూర్,పిల్లర్ నంబర్ 225 సమీపంలోని ప్రసిద్ధ 'షా ప్యాలెస్' వేదికగా శనివారం రాత్రి వలీమా విందు (రిసెప్షన్) కార్యక్రమం అత్యంత ఘనంగా జరిగింది.ఈ శుభకార్యానికి పలువురు మత పెద్దలు,రాజకీయ,సామాజిక రంగాల ప్రముఖులు భారీ సంఖ్యలో తరలివచ్చి నూతన వధూవరులను అభినందించారు.ఈ వివాహ వేడుకలో జమాత్ ఇస్లామీ హింద్ తెలంగాణ రాష్ట్ర తాత్కాలిక అధ్యక్షుడు (ఖాయమ్ మోఖమ్) జనాబ్ ఎం.ఎన్. బైగ్ జాహీద్ సాహిబ్ ముఖ్య అతిథిగా పాల్గొని వరుడు,వధువులకు తమ శుభాకాంక్షలు తెలియజేశారు.వీరితో పాటు జనాబ్ మహమ్మద్ సాదిక్ అహ్మద్ (జమాత్ ఇస్లామీ హింద్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు),జనాబ్ అబుల్ ముకర్రం ముస్తాక్ (సంస్థ కార్యదర్శి),ఖాజీ మహమ్మద్ ఇస్మాయిల్ నిజామీ వైస్ ప్రెసిడెంట్, గోదావరిఖని,జనాబ్ అహ్మద్ పాషా టి ఎం ఆర్ ఈ ఐ ఎస్ కౌన్సెలర్,ఈ కార్యక్రమంలో జమాత్ ఇస్లామీ హింద్ ప్రతినిధులు,స్థానిక నాయకులు, ఉభయ కుటుంబాల బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన దంపతులు నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.



# గోపా గౌడ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ పెద్దపల్లి శాఖ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో 2026 సంవత్సరంలో పదవ తరగతి 100 మంది స్టూడెంట్లకు సన్మాన కార్యక్రమం

**ద్వారక నగర్ 14 హైదరాబాద్ మిర్రర్**

స్థానిక సాయి లీల రెసిడెన్సి లో గోపా గౌడ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ పెద్దపల్లి శాఖ ఆధ్వర్యంలో 2026 సంవత్సరంలో పదవ తరగతిలో అత్యుత్తమ మార్కులు 500 పైగా సాధించిన సుమారు 100 మంది విద్యార్థినీ విద్యార్థులకు ప్రతిభా పురస్కార్ అవార్డుల ప్రధానోత్సవం ఇదే కార్యక్రమంలో నూతనంగా ఎన్నుకోబడిన గౌడ ప్రజాప్రతినిధులను రామగుండం నుండి బాలసాని తిరుపతి గౌడ్ ని మంథని మునిసిపల్ నుండి మాచిడి రాజు గౌడ్ ని సన్మానించడం జరిగింది. ఇందులో భాగంగా మొదటగా టాప్ ఐదుగురికి 589 585 583 583 576 571 మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు నగదు పురస్కారం కూడా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గోపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవీ శ్రీనివాస్ గౌడ్ ఉపాధ్యక్షులు ముద్దగొని రామ్మోహన్ గౌడ్ బత్తిని సత్యనారాయణ గౌడ్ వీరయ్య గౌడ్ రాష్ట్ర నాయకులు అమరగోని నరసయ్య గౌడ్ పెద్దంపేట్ శంకర్ గౌడ్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు మంద రమేష్ గౌడ్ ప్రధాన కార్యదర్శి బందారపు యాదగిరి గౌడ్ కోశాధికారి కొక్కిసా దేవేందర్ గౌడ్ ఉపాధ్యక్షులు బాలసాని స్వామి గౌడ్ గాదర్ల కొమరయ్య గౌడ్ ముక్కెర రాజయ్య గౌడ్ తిరుమల సురేందర్ గౌడ్, మాచిడి మహేందర్ గౌడ్ తదితర గోపా బాధ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# విద్యార్థినీ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు ప్రతీక గా ప్రభుత్వ పాఠశాలలు కలెక్టర్

**మెదక్ హైదరాబాద్ మిర్రర్ దినపత్రిక జూన్ 14**

ప్రభుత్వ పాఠశాలలు 928, ప్రైవేట్ 109 మొత్తం 1037 స్కూల్స్ పునఃప్రారంభమవుతున్నాయి1,26,000 మంది విద్యార్థులు బడిబాట పట్టనున్నారు. కలెక్టర్ మా విద్యార్థుల జీవితాలకు మార్గదర్శకాలుగా నిలుస్తున్న మా ఉపాధ్యాయులకు శుభాభినందనలు.ప్రైవేట్ బడులకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని తల్లిదండ్రులకు సూచన.తరగతి గదుల్లోకి కొత్త ఉత్సాహంతో విద్యార్థినీ విద్యార్థులు అడుగు పెట్టాలి క్రమశిక్షణతో చదువుకుని ఉజ్వల భవిష్యత్తును సొంతం చేసుకోవాలి:పాఠశాలల్లో మంచినీరు, మరుగుదొడ్లు, విద్యుత్ సౌకర్యం మరియు పాఠశాల పరిసరాల పరిశుభ్రతను పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంచాలి. బడిబాట కార్యక్రమంలో భాగంగా, మొదటి రోజే విద్యార్థులకు కొత్త పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు అందించాలని స్పష్టం ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యా ప్రమాణాలు అందుబాటులో ఉన్నాయని, తల్లిదండ్రులకు భరోసామెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ పాఠశాలల పునఃప్రారంభం నేపథ్యంలో విద్యా ప్రణాళికకు రూపొందించుకొని పటిష్టంగా అమలు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో సోమవారం నుంచి పాఠశాలలు ప్రభుత్వ పాఠశాలలు 928 , ప్రైవేట్ పాఠశాలలు 109. మొత్తం 1037 స్కూల్స్ పునఃప్రారంభమవుతున్నాయని అందులో ప్రభుత్వ 83,000 , ప్రైవేటు 43,000 మొత్తం 1,26,000 మంది విద్యార్థులు బడిబాట పట్టనున్నారని కలెక్టర్ తెలిపారు. విద్యాశాఖ కొత్త పుస్తకాలు, విద్యార్థి మిత్ర కిట్ల పంపిణీకి ఏర్పాట్లు చేసిందని తెలిపారు. ఒకటో తరగతి విద్యార్థులకు ప్రత్యేక స్వాగత కార్యక్రమాలు నిర్వహించనున్నారు. పాఠశాలల్లో తాగునీరు, మరుగుదొడ్లు, మధ్యాహ్న భోజన ఏర్పాట్లపై



అధికారులు దృష్టి సాధించారన్నారు.. హాజరు శాతం పెంపు, డిజిటల్ బోధనకు ప్రాధాన్యం ఇవ్వనున్నామని తెలిపారు.విద్యార్థి విద్యార్థులు నూతన ఉత్సాహంతో పాఠశాలలో అడుగు పెట్టాలన్నారు కార్పొరేట్ స్థాయికి దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన గుణాత్మక విద్య నందిస్తున్నామని తప్పనిసరిగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను పంపించే బాధ్యత తల్లితండ్రుల దేనని గుర్తు చేశారు.ఈ విద్యా సంవత్సరాన్ని మనం ప్రారంభిస్తున్న ఈ తరుణంలో, మన పాఠశాల సామరస్యంతో, విజయంతో నిండిపోవాలని ఆకాంక్షించారు.

# ప్రభుత్వ పాఠశాల మూసివేత నిర్ణయాన్ని ముఖ్యమంత్రి ఉపసంహరించుకోవాలి విజ్ఞప్తి

## ప్రభుత్వ పాఠశాల పరిరక్షణ కోసం అన్ని జిల్లా కేంద్రాల్లో రౌండ్ టేబుల్ సమావేశాలు ఏర్పాటు చేస్తాంలి

**హైదరాబాద్ గాంధీభవన్ దినపత్రిక జూన్ 14**

వలస సుభాష్ చంద్రబోస్ రాష్ట్ర అధ్యక్షులు బాలల హక్కుల ప్రజా వేదికతెలంగాణ రాష్ట్రంలో 23 వేల ప్రభుత్వ పాఠశాలను మూసివేసి పాఠశాల సంఖ్యను నాలుగు వేలకు కుదిస్తామంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పిన అంశాన్ని తీవ్రంగా బాలల హక్కుల ప్రజా వేదిక రాష్ట్ర కమిటీ నుండి ఖండిస్తున్నట్లు బాలల హక్కుల ప్రజావేదిక రాష్ట్ర అధ్యక్షులు వలస సుభాష్ చంద్రబోస్ పేర్కొన్నారు తక్షణమే ఈ ఆలోచనను ఉపసంహరించుకోవాలని ముఖ్యమంత్రి ని కోరుతున్నట్టు ఆయన తెలిపారు విద్యార్థులకు దగ్గరలో పాఠశాల ఉండే విధంగా ఉండాలని విద్యా హక్కు చట్టం 2009 లో ప్రాథమిక హక్కుల్లో పొందుపరిచారని కానీ ముఖ్యమంత్రివర్యులు నిర్ణయం గ్రామీణ పేద బడుగు బలహీన వర్గాల దళిత గిరిజన విద్యార్థుల ప్రాథమిక విద్య హక్కును కాలా రాసేలా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు ప్రతి గ్రామంలోనూ ప్రభుత్వ పాఠశాల ఉండేలా ప్రభుత్వం కృషి చేయాలి అని ఆయన అన్నారు ప్రభుత్వ విద్యపై ప్రజలకు నమ్మకం కలిగించే ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థి సంఖ్యను పెంచే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు ఎన్నికల సమయంలో విద్యకు 15% శాతం బడ్జెట్ కేటాయిస్తామని మహబూబ్ నగర్ లో పాదయాత్ర చేస్తున్న సమయంలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ హామీ ఇచ్చారని గుర్తు చేశారు కాంగ్రెస్ హామీ ఇచ్చిందని గుర్తు చేశారు అధికారంలోకి వచ్చి రెండున్నర ఏండ్లు గడిచిన ఇచ్చిన హామీలు అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందని ఆయన ఆరోపించారు ఉచిత నిర్బంధ విద్య హక్కు చట్టాన్ని ప్రభుత్వం అమలు చేసే విధంగా కృషి చేయాలని బాలల హక్కుల ప్రజా వేదిక నుండి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులకు విజ్ఞప్తి చేస్తున్నట్టు ఆయన తెలిపారు ఇప్పుడు విద్యారంగం వ్యాపార రంగంగా మారిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు పేద విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలలు ముఖ్యమని వాటిని బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కృషి చేయాలని ఆయన సూచించారు రాజ్యాంగ లక్ష్యాలు సాధించాలంటే కేవలం విద్య తోనే సాధించగలమని ఆయన చెప్పారు ప్రభుత్వ స్కూలు రద్దు చేయాలని చూస్తే ఊరుకునేది లేదని ఆయన అన్నారు ఇట్టి విషయంపై



బాలల హక్కుల ప్రజా వేదిక రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ప్రజా సంఘాలతో అన్ని జిల్లా కేంద్రాలలో ప్రభుత్వ బడులు పరిరక్షణ కోసం జిల్లా స్థాయిలో రౌండ్ టేబుల్ సమావేశాలు ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు ముఖ్యమంత్రి గారు ప్రభుత్వ స్కూల్ రద్దు విషయాన్ని ఉపసంహరించుకోవాలని బాలల హక్కుల ప్రజా వేదిక రాష్ట్ర కమిటీ నుండి విజ్ఞప్తి చేస్తున్నట్టు ఆయన తెలిపారు

# ప్రపంచ రక్తదాతల దినోత్సవం ఘనంగా 51 వ సారి రక్తదానం చేసిన

## డాక్టర్. డి. ఓం ప్రకాష్

- రక్తదానం చేసి ఎందరికో ప్రాణాలు కాపాడిన ఓం ప్రకాష్
- ఓం ప్రకాష్ కు రాష్ట్ర ఉత్తమ రక్తదాత అవార్డు, డాక్టరేట్ తో సత్కరించిన ప్రభుత్వం
- రక్తదానం చేయడంలోనే తృప్తి
- రక్తదానం చెయ్యండి - ప్రాణదాతలు అవ్వండి: ఓం ప్రకాష్
- నా జీవితం ప్రజాసేవకే అంకితం : డాక్టర్ డి ఓంప్రకాష్

**నారాయణఖేడ్ జూన్ 14 హైదరాబాద్ మిర్రర్**

నారాయణఖేడ్ తెలంగాణ రాష్ట్ర ఉత్తమ రక్తదాత అవార్డు గ్రహీత డాక్టర్.డి.ఓం ప్రకాష్ ఆధ్వర్యంలో ప్రపంచ రక్తదాతల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 51 వ సారి రక్తదానం చేసిన డాక్టర్. డి. ఓం ప్రకాష్ కు శాలువాతో ఘనంగా సన్మానం చేసినారు. ఓం ప్రకాష్ రాతదనం చేయడం, రక్తదాన శిబిరాలు నిర్వహించడంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఓం ప్రకాష్ ను గుర్తించి రాష్ట్ర ఉత్తమ రక్తదాత అవార్డు తో సత్కరించింది. ఈ మధ్యలోనే పాండిచ్చేరి యూనివర్సిటీ నుండి డాక్టరేట్ అవార్డు తో సత్కరించింది.ఈ ఆపద్బాంధవునికి ఎన్నో అవార్డులు, బిరుదులు పొందిన ప్రాణాదత డాక్టర్. డి. ఓం ప్రకాష్. మాట్లాడుతూ ప్రజల సేవే నా జీవితం, అదే నా లక్ష్యం నా జీవితం ప్రజాసేవకే అంకితమని సామాజిక సేవ కార్యకర్త, ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు డాక్టర్. డి ఓంప్రకాష్ అన్నారు. తన జీవితాన్ని పూర్తిగా ప్రజాసేవకే అంకితం చేసిన ఆయన, సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారు. ఇప్పటికే 51 సార్లు రక్తదానం చేసి, ప్రాణాపాయ స్థితిలో ఉన్న అనేకమంది బాధితుల ప్రాణాలను కాపాడిన ధైర్యశాలి డాక్టర్.డి ఓంప్రకాష్. రక్తదానం ద్వారా ఎందరో కుటుంబాల్లో ఆనందాన్ని నింపిన ఆయన, యువత రక్తదానం వైపు ముందుకు రావాలని ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తున్నారు. కరోనా మహమ్మారి సమయంలో దేశం మొత్తం భయాందోళనలో ఉన్న వేళ, ఇతర రాష్ట్రాలకు చెందిన కార్మికులు స్వగ్రామాలకు చేరుకోలేక ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకున్న డాక్టర్ ఓంప్రకాష్, తన సొంత ఖర్చులతోనే వారిని వారి స్వస్థలాలకు పంపించే బాధ్యతను భుజాన వేసుకున్నారు. ఆ కష్టకాలంలో మానవత్వానికి నిజమైన నిర్వచనంగా నిలిచారు. అలాగే, మానవ హక్కుల పరిరక్షణ, పేదలు, అణగారిన వర్గాల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ, అన్యాయాలపై స్వరం



వినిపిస్తున్నారు. ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయడంలో.ముందుంటున్నారు.సమాజంలో మార్పు రావాలంటే ప్రతి ఒక్కరూ సేవాభావంతో ముందుకు రావాలని, తన జీవితమే అందుకు నిదర్శనమని డాక్టర్.డి ఓంప్రకాష్ పేర్కొన్నారు. ప్రజాసేవే పరమావధిగా కొనసాగుతున్న ఆయన సేవలు అనేక మందికి ప్రేరణగా నిలుస్తున్నాయి.

# లక్ష్మి సిరులు వలుకబోసే లక్ష్మీ నగర్ సెంటర్లో వారం రోజుల నుండి వీధి దీపాలు లేక కటిక చీకటి

- అసలే ప్రధాన వ్యాపార కూడలు వీధి దీపాలు వెలగకుంటే మా గతేంటి
- అంబికా మెడికల్ షాప్ నుండి కృష్ణ న్యూరో షాపు వరకు
- ఎన్ని మార్లు చెప్పినా వారం రోజుల నుండి వీధి దీపాలు వెలగడం లేదు
- రాత్రిపూట రోడ్డు మీద వెళ్లడానికి భయం
- ఒకవైపు రోడ్డు వెడల్పుతో బిల్డింగులు కులగొట్టే చప్పుళ్ళు మట్టి పెల్లల చప్పుళ్ళు

**ద్వారక నగర్ జూన్ 14 హైదరాబాద్ మిర్రర్**

రామగుండం కార్పొరేషన్ పరిధిలో లక్ష్మీ నగర్ ఏరియాలో ప్రధాన వ్యాపార కూడలిలో అధిక సంఖ్యకుల రాకపోకలతో కొనసాగుతుండే అంబికా మెడికల్ షాపు నుండి కృష్ణ న్యూరో సర్జన్ సిటీ స్కాన్ వరకు గల ప్రధాన రోడ్డు మార్గం వెంట వారం రోజుల నుండి వీధి దీపాలు వెలగకపోవడంతో ఆ ప్రాంతంలో తిరిగే ప్రజలు భయాందోళన గురవుతున్నారు ఒకవైపు రోడ్డు వెడల్పు కార్యక్రమంలో భాగంగా సిటిస్కాన్ కు ఎదురుగా ఉండే బిల్డింగు కూలగొడుతూ రోడ్డుకి ఇరువైపులా ప్రజలు రాకుండా అడ్డంకులు వేస్తూ పనిచేస్తూ ఉంటే రాత్రిపూటలో ఈ అడ్డంకులు కనిపించకపోవడంతో ప్రజలు వెళ్తా ఉంటే అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. అలాగే రాత్రంతా కరెంటు లేకపోవడంతో ఈ షాపులలో పనిచేసే గుమస్తాలు రాత్రిపూట వెళ్లాలంటే జంకుతున్నారు ఈ విషయంలో సంబంధిత అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా కూడా వార రోజుల నుండి అందాకారంలో ఈ రోడ్లన్నీ కొనసాగుతున్న ఉంటే ఎవరు పట్టించుకోవడం లేదంటూఆ ప్రాంతంలో ఉండే వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ది ఈ పరిధిలో ఉండే కార్పొరేటర్ కూడా ఎన్నిసార్లు చెప్పినా కూడా చెడి చప్పుడు లేకుండా పోయింది ..ఎందుకు ఇంత ఈ వ్యాపార కూడళ్ళు అంటే సంబంధిత అధికారులకు గానీ ప్రజాప్రతిని నిర్లక్ష్యం అంటూ వ్యాపారులు అందులో పని చేసే గుమస్తాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు గతంలో కూడా రోడ్ల రిపేర్ పేరుతో రోడ్ల వెడల్పుతో బిల్డింగ్లను కూలగొట్టి విధివిధానాలలో కూడా రాకపోకలు స్తంభించి పూర్తిగా వ్యాపారాలు అన్నీ కూడా జీరో స్థాయిలో కొనసాగాయని ఇప్పుడిప్పుడు కాస్త మెరుగుపడుతున్నది మా వ్యాపార కేంద్రాలు అనుకుంటే ఈ రాత్రిపూట వీధి దీపాలు వెలగకపోవడంతో ప్రజలు రావడానికి ఇబ్బంది పడుతున్నారు అంటూ ఆ ప్రాంతంలో ఉండే వ్యాపారులు అధికారులను విన్నవించుకుంటున్నారు ఆవేదన వ్యక్తం చేసుకుంటున్నారు ఇప్పటికైనా సంబంధించిన అధికారులు స్పందించి వెంటనే రాత్రి పూట వీధి దీపాలు వెలిగేలా తక్షణ చర్యలు తీసుకోవాలంటూ వారు కోరుతున్నారు

Printed, published and edited by Makam Gangadhar H. No. 11-5-565, Bhagyalaxmi Towers, Venkateswara Colony, saroornagar, Ranga Reddy Dist. 500 035. T. GOwened by Makam Gangadhar and Printed at Ratna Graphics, H. No. 2-3-703/7, Tirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500013 T. G.H. No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Rangareddy Dist. 500 035. T. G. Editor & Managing Director : Makam Gangadhar +919393446188, PRGI No. TGTEL/2026/A1889